RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 155 పేజీలు: 08 గురువారం20నవంబర్2025

# ఇందిరమ్మ చీరల పంపిణీ షురూ..



ప్రజా గొంతుక డెస్క్ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల్లో 65లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35లక్షల మంది మహిళలకు చీరలను పంపిణీ చేస్తామని వివరించారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి, వారి వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇప్పటికే ఆమేరకు అనేక పథకాలు అమల్లోకి తీసుకురావడం జరిగిందని, రానున్న రోజుల్లో మరిన్ని పథకాలను అమల్లోకి తీసుకొస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# సత్యసాయిబాబా మార్గంలో నడుద్దాం

ప్రజా గొంతుక డెస్క్ భగవాన్ శ్రీసత్యసాయిబాబా శత జయంతి ఈ తరానికి ఒక వేడుక మాత్రమే కాదు.. దైవ ఆశీర్వాదం. భౌతికంగా మనతో లేకున్నా ఆయన ప్రేమ, బోధనలు, సేవాస్ఫూర్తి నేటికీ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని నడిపిస్తున్నాయి. సత్యసాయి చూపిన సేవా మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి..'అని ప్రధాని నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా బుధవారం పుట్టపర్తి చేరుకున్న ప్రధాని మోదీ తొలుత భగవాన్ మహా సమాధి వద్ద నివాళులర్పించారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆధ్యాత్మికతను మానవ సేవకు పునాదిగా చేసిన మహానుభావుడు సత్యసాయి బాబా అని కొనియాడారు. 'సాయిరామ్..'అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన ప్రధాని.. పవిత్ర భూమి పుట్టపర్తిలో గడపడం తనకు ఆధ్యాత్మిక, భావోద్వేగ అనుభూతిని కలిగిస్తున్నాయన్నారు. బాబా శతజయంతి సందర్భంగా రూ.100 స్మారక నాణెం, పోస్టల్ స్టాంపులు విడుదల చేయడం తమ ప్రభుత్వానికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు.






# పిఎం కిసాన్ నిధులు విడుదల

ప్రజా గొంతుక డెస్క్ పిఎం-కిసాన్ పథకం యొక్క 21వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బుధవారం విడుదల చేశారు. తమిళనాడులోని కోయంబత్తూరులో జరిగిన కార్యక్రమంలో మోడీ ఈ నిధులను విడుదల చేశారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

ప్రజా గొంతుక డెస్క్ నగరంలో రెండు నెలల తర్వాత వచ్చే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని, బీఆర్ఎస్ పార్టీ పవర్ చూపిస్తామని ఆ పార్టీ కార్యకర్తలు శపథం చేశారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలపై తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు.వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు మరింతగా కష్టపడి, వ్యూహాత్మకంగా పార్టీని గెలిపించుకుంటామని, దానికి భరోసా పార్టీ అగ్రనాయకత్వం నుంచి లభిస్తుందని వారు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసేంత వరకు కష్టపడి పని చేస్తామని స్పష్టం చేశారు.





# ఢిల్లీలో తీవ్రం గా వాయు కాలుష్యం

ప్రజా గొంతుక డెస్క్ ఢిల్లీ, దేశ రాజధాని ప్రాంతం (ఎన్‌సిఆర్)లో వాయు కాలుష్యం సమస్య తీవ్రమైంది.శీతాకాలం కావడంతో పరిస్థితి మరింత దిగజారింది. ఈ నేపథ్యంలో తక్షణ చర్యలు తీసుకోవడానికి వాయునాణ్యత నిర్వహణ కమిషన్ (సిఎక్యూఎం)కు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. అలాగే, పాఠశాలల స్పోర్ట్స్, అథ్లెటిక్స్ కార్యక్రమాలను వాయిదా వేయడాన్ని పరిశీలించాలని సిఎక్యూఎంకు సుప్రీంకోర్టు సూచించింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు:





భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/19 కేంద్రంలో ఓరుగంటి వీరయ్య భవనంలో, దివంగత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 108 వ జయంతి వేడుకలు అశ్వాపురం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందిరమ్మ చిత్రపటానికి పూలలమాలలు వేసి నివాళులు అర్పించారు. అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుఓరుగంటి బిక్షమయ్య. మాట్లాడుతూ అమ్మ ఇందిరమ్మ మరణించి 41 ఏండ్లు గడిచినా భారత జాతి గుండెల్లో ఇప్పటికీ సజీవంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, కొండాబత్తుల ఉపేందర్, తూము వీరరాఘవులు, బచ్చు వెంకటరమణ, ఆవుల రవి, మట్టా వీరభద్రారెడ్డి, గొల్లపల్లి నరేష్, ఎస్కే మోసిన్, కొప్పుల శ్రీనివాసరెడ్డి, వేముల విజయ్, కోలా శశికాంత్, బొబ్బల సాయి కుమార్, మాదినేని నరసింహారావు, బరాజు సంపత్, కాసర్ల నరసయ్య, మురికిపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే చేతుల మీదుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బుధవారం ప్రారంభించారు. మండలంలో దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు, ములకపాడు, కాశీ నగరం, ఆర్లగూడెం గ్రామాలలో కొబ్బరికాయ కొట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, అందులో భాగంగానే రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దళారుల చేతిలో మోసపోకుండా రైతులే.. నేరుగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి వారు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. అదేవిధంగా అధికారులు కూడా రైతులు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి త్వరితగతిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ తో పాటుగా మండల తాసిల్దార్ వారి సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు, డిసిసిబి బ్యాంక్ అధికారులు, దుమ్ముగూడెం వ్యవసాయ సహకార పరపతి సంఘం అధికారులు, సిబ్బంది, పోలీస్ శాఖ అధికారులు, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చర్ల మండలంలోని గుంతలు పడ్డ

## రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలి







ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం మండలం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్. మానెం రామకృష్ణ.పిలుపు మేరకు చర్ల మండలం లోని గుంతలు పడ్డ రోడ్లు సమస్యల పై చర్ల ఎంపీడీవో ఆఫీస్ లో చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కోకన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీగా వెళ్లి ఎంపీడీవో ఈదయ్యకి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ విషయంపై ఈదయ్య స్పందించి కలెక్టర్ కి ఐటిడిఏ పి.ఓకి తెలియజేస్తాను.అని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా దొడ్డి తాతరావు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అన్ని మండలాలో ఇసుక లారీల వలన ప్రభుత్వం రెండు సంవత్సరాల నుండి రోడ్లును పట్టించుకోకపోవడం వలన రోడ్లు అన్ని గోతులు గుంటలతో నిండి పోయినవి గోతులు తప్ప రోడ్డులు కనిపించడం లేదు ఇంటి నుండి బండిపై బయటకు వెళ్లిన మనిషి ఇంటికి తిరిగి వచ్చే వరకు బయపడుతున్నారు.అనేక మంది యువకులు చనిపోయారు ఇసుక లారీల వలన రోడ్లు పాడైంది.ఒక వంతు దుమ్ము దూళి తో దగ్గు ఊపిరి తిత్తులు పాడైపోతున్నాయి.ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్నరు చర్ల మండలంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు పట్టించుకునే నాథుడే లేదు ఇకనైనా రోడ్డు వేసి ప్రజలకు న్యాయం చేయాని ఎడల ప్రజల పక్షాన ఉద్యమాలు చేస్తున్నే ఉంటామని తెలియజేసారు ఈ కార్యక్రమం లో పార్టీసీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్.గొర్ల రాజబాబు.జోగిరాజు దినసరపుభాస్కర్ రెడ్డి.పంజా సతీష్.చందామల్ల వాణి.కారం కన్నారావు.కట్టం కన్నారావు.సంతపూరి సతీష్.కనుకు వీరభద్రం.వంకాయల కృష్ణ.పవన్ సాంబశివరావు.చెన్నుమల్ల వంశి.ఎడ్ల రాందాసు.కుక్కడప్పు సాయి.కనితి బాలకృష్ణ.తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ జర్నలిస్టుల ఛలో కలెక్టరేట్

షాద్ నగర్ నవంబర్ 20 ( ప్రజా గొంతుక ) జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలం చెల్లి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తోందనీ..ప్రతీ మూడు నెలలకు ఒక్కసారి రెన్యూవల్ చేస్తూ స్టిక్కరింగ్ పద్ధతి కొనసాగిస్తూ వస్తున్న తీరుపై రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులు ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తూ బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించే కార్యక్రమానికి సంసిద్ధులయ్యారు. ఇందులో భాగంగా షాద్ నగర్ డివిజన్ జర్నలిస్టులు పెద్ద ఎత్తున చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తరలి వెళ్లారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపీ), షాద్ నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జే రాఘవేందర్ గౌడ్, నరేష్, జిల్లా కార్యదర్శి లక్కాకుల రమేష్ కుమార్, ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తదితరులు ఆధ్వర్యంలో డివిజన్ జర్నలిస్టులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి తరలి వెళ్లారు.జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలం చెల్లి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తోందనీ.. ప్రతీ మూడు నెలలకు ఒక్కసారి రెన్యూవల్ చేస్తూ స్టిక్కరింగ్ పద్ధతి కొనసాగిస్తూ వస్తున్నందున వృత్తిలో నుంచి వెళ్లిపోయిన వారికి అక్రిడిటేషన్ కొనసాగుతున్నదనీ ఫిల్డ్ లో ఉండి జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్న వారికి కొత్తగా అక్రిడిటేషన్ ఇచ్చే పరిస్థితి లేదనీ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల పక్షాన ఆలోచన చేసి త్వరితగతిన స్టిక్కరింగ్ పద్ధతికి స్వస్తి చెప్పి.. కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలనీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా కేపీ, డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, నరేష్ లు డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రయివేటు విద్యాసంస్థలో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు జర్నలిస్టుల కోటాలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలనీ డీఈవో ఇచ్చే లెటర్ ను విద్యాసంస్థల యాజమాన్యాలు కొన్ని పరిగణలోకి తీసుకోవడం లేదనీ దీనిపై ప్రత్యేక చొరవ తీసుకుని అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు విద్యాసంస్థలో ఫీజు రాయితీ కల్పించాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని జర్నలిస్టులు ముట్టడించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ జర్నలిస్టులు జర్నలిస్టులు ఆంజనేయులు గౌడ్, శ్రీశైలం, సలీం, మన్సూర్ అలీ ఖాన్, నరసింహారెడ్డి, ఖాజా సోహెల్, రాకేష్, షకీల్, నరేష్, మన్సూర్ అలీ, కృష్ణ, జగన్, నరేందర్, శ్రీనివాస్, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సూరారం మాజీ ఉప సర్పంచ్ హబీబ్ మృతి



కుత్బుల్లాపూర్ నవంబర్ 20 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం మాజీ ఉప సర్పంచ్ మహమ్మద్ హబీబ్ (75) బుధవారం తన స్వగృహం లో మృతి చెందారు. ఆయన గత కొంతకాలంగా షుగర్, రక్త పోటు వ్యాధితో బాధపడుతున్నాడు. 1981-1985 వరకు ఆయన నాటి సూరారం గ్రామ పంచాయతీలో ఉప సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించారు.ఆనాటి సర్పంచి ముత్తయ్య ముదిరాజ్ తో కలిసి సూరారం గ్రామానికి విశిష్ట సేవలను అందించారు. ఆదాయం కోసం ఆయన ఏనాడు వెంపర్లాడకుండా షాపూర్ నగర్ లోని ఆర్ జి ఫౌండ్రీ పరిశ్రమ లో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ సూరారం గ్రామ పంచాయతీకి ఉపసర్పంచిగా బాధ్యతలు నిర్వహించారు. హబీబ్ మృతికి సూరారం గ్రామస్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్గీయ హబీపు మృతదేహానికి ఘన నివాళులు అర్పించారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి మరియు బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం - నల్లగొండ జిల్లా



నల్గొండ జిల్లా ప్రతినిధి: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:19 పంచాయతీ ఎన్నికల విషయం లో ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం - 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి మరియు బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ నేలపట్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ లో గ్రామ పంచాయతి ఎన్నికలకు వెళ్లాలని ప్రకటించిన నిర్ణయాన్ని 42% బీసీ రిజర్వేషన్ సాధన సమితి తీవ్రంగా ఖండిస్తున్నది అన్నారు.డిసెంబర్ నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ శీతాకాల సమావేశాల దృష్ట్యా, ప్రభుత్వం తక్షణంఅఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిఅన్ని పార్టీల నాయకులతో కలిసి ప్రధానమంత్రితో భేటీకి అపాయింట్మెంట్ తక్షణమే పొందాలనీ,భేటీలో 42% బీసీ రిజర్వేషన్లకు కేంద్ర ఆమోదం తీసుకురావడం 9 వ షెడ్యూల్ లొ చేర్పించడము రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన బాధ్యత.ప్రధానమంత్రి అపాయింట్మెంట్ ఇవ్వకపోతే లేదా కేంద్రప్రభుత్వంసహకరించకపోతే,బీసీ రిజర్వేషన్ల అడ్డంకులకు బీజేపీ వైఖరిని ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలనీ.కేంద్రం దిగి వచ్చే వరకు భారీ స్థాయిలో ప్రజా పోరాటం నిర్వహిమని. రాహుల్ గాంధీ గారు పార్లమెంట్ లొ ఈ విషయాన్ని ప్రస్తావించచాలని,బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి నిజమైన చిత్తశుద్ధి ఉంటే, వెంటనే అమలు చేయాలి, లేకపోతే, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీసీ వర్గాల ప్రయోజనాల పట్ల అంకితభావం లేని పార్టీగా ప్రజల ముందునిలుస్తుందిని తెలిపారు.

# చర్ల మండలంలో ఘనంగా శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారికళ్యాణం









ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కార్తీక మాసం మాస శివరాత్రి సందర్భంగా శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణంచర్ల రఘు థియేటర్ మెయిన్ రోడ్డు శేశెట్టి సాంబశివరావు ఇంటి ఆవరణలో ఘనంగా జరిగింది.ఈ కళ్యాణం లోశేశెట్టి సాంబశివరావు.శారద దంపతులు.దొడ్డిశ్రీను.కళ్యాణిదంపతులుకళ్యాణంలోకూర్చున్నారు.స్వామి వారి కళ్యాణాన్ని తిలకించడానికి.భక్తులు. మహిళలు.చర్లమండలప్రజలు అధికంగా పాల్గొన్నారు.అంతకుముందు అదే వేదికపై చర్ల మండల ధర్మ రక్షణ కమిటీ ఆధ్వర్యంలో 21వ మంగళవారం సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది.ఈ కార్యక్రమంలో ధర్మ రక్షణ కమిటీ సభ్యులు చర్ల మండలం భక్తులు. తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బి.శ్యామ్, ప్రణయ్ కుమార్ ఎన్నిక






ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నవంబర్ 18న పాల్వంచలో జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ మహాసభలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా శ్యామ్ ప్రణయ్ కుమార్లుఎన్నికయ్యారు.నూతన కార్యవర్గం మొత్తం 19 మందితో ఎన్నుకోవడం జరిగింది.బి.శ్యామ్ జిల్లా అధ్యక్షుడు (ఇల్లందు)ఉపాధ్యక్షుడు వెంకటేష్ (కొత్తగూడెం)ప్రణయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి (మణుగూరు)సహాయ కార్యదర్శి ప్రేమ్ కుమార్ (గుండాల) కోశాధికారి.సాగర్ (కొత్తగూడెం)మరో 11 మందితో కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పొడగంటి నాగరాజు ప్రమాణ స్వీకారం చేపించారు.మైనింగ్,గిరిజన యూనివర్సిటీ ని ఏర్పాటు చేయాలి, పెండింగ్లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలి పెంచిన విద్యార్థుల బస్ పాస్ చార్జీలు తగ్గించాలి చదువుకునే విద్యార్థులకు బస్ పాస్ ఫ్రీ ఇవ్వాలి. 20 20 నూతన విద్యారంగా చట్టాన్ని రద్దు చేయాలి. విద్యార్థుల పాఠ్యపుస్తకాలలో బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న మతపరమైన సిలబస్ ను తొలగించాలి. మహాసభ ఈతీర్మానాలనుఆమోదించటం జరిగింది.

# భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 19:హరిత విప్లవం పేదరిక నిర్మూలనకై కృషి చేసిన భారత దేశపు మొట్టమొదట మహిళ ప్రధాని భారతరత్న దివంగత శ్రీమతి శ్రీ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా శివంపేట మండలంలోని చిన్న గొట్టిముక్కుల సర్కిల్ దగ్గర ఇందిరా గాంధీ యొక్క విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన డిసిసి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్. పేదల అభ్యుదయం, దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కు మహిళ, విశ్వ వేదికగా పై భారతావని మహా శక్తిగా నిలిపిన మాజీ ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహా నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో శివంపేట మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపిటిసి నర్సింలు, మల్లేష్,రాజి రెడ్డి,దొంతి వెంకట్ రెడ్డి,గొల్లరవి, కొడకంచి శివ గౌడ్, ప్రెస్ రిపోర్టర్ అబ్దుల్ అజీజ్,కుమ్మరి నాగరాజు,శివంపేట మండల వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గురువారం20నవంబర్2025

RNI:TGTEL/25/A1032

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## యువతి, యువకులకు,ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి.....

కే వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను నల్గొండ జిల్లా ప్రతినిధి: ప్రజా గొంతుక న్యూస్ నవంబర్:19భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నిడమనూరు మండల మహాసభలు బుధవారం ముకుందాపురం లో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మల్లికంటి చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా ఈ మహాసభలకు కే వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను హాజరై మాట్లాడుతూ డివైఎఫ్ఐ అందరికీ విద్యా ఉపాధి అవకాశాలు కల్పించాలని పోరాటాలు నిర్వహిస్తుంది. నిరుద్యోగం రోజు రోజుకు పెరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు ఉద్యోగాలు కల్పించడం లేదు. దేశ జనాభాలో అధిక శాతం ఉన్న యువత నేడు ఉపాధి లేక జీవితాల మీద ఆశలు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు కనుక ప్రభుత్వాలు రుణాలు ఇచ్చి యువతకు స్వయం ఉపాధి కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం ఏట రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చింది కానీ ఇప్పటివరకు ఆ దిశగా అడుగులు వేయడం లేదు వెంటనే ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నిటిని భర్తీ చేయాలన్నారు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేసి యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఉపాధి అవకాశాలు లేక చదువుకున్న యువకులు గుమస్తాలుగా, డ్రైవర్లుగా, మెకానికులుగా పనిచేస్తున్నారని, ఉపాధి అవకాశాలు లేక డ్రగ్స్ కి మద్యానికి బానిసలై ప్రాణాలు కోల్పోతున్నారని వారన్నారు ఈనెల 20,21 వ తేదీలలో తిప్పర్తి మండల కేంద్రంలో నిర్వహించే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఈ మహాసభలో గతంలో నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకుంటామని తెలిపారు ఈ మహాసభలో మండల నూతన కమిటీని ఏర్పాటు చేశారుమండల అధ్యక్షులుగా వెంపటి మహేష్, కార్యదర్శిగా మల్లి కంటి చంద్రశేఖర్ ఉపాధ్యక్షులుగా కందుకూరు కోటేష్, శ్యామల రాజేష్, రొయ్య శ్రీను, నడ్డి నాగరాజు, సహాయ కార్యదర్శులుగా ఖమ్మంపాటి కోటేష్,లెంకలపల్లి పరిపూర్ణాచారి, కొండేటి నరేష్, సలికంటి కోటయ్య, మరో 7 గురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు ఈ మహసభలో పాల్గొన్నవారు వ్యాకాస జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరు కోటేష్, సిఐటియు మండల నాయకులు ఇంజమూరి, శివ,డివైఎఫ్ఐ నాయకులు మాచర్ల కోటేష్ ధర్మారపు మధు వెంకటేష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు



## రహదారులు మరమ్మతు పనులు తక్షణమే పూర్తి చేయాలి అని బిఆర్ఎస్ పార్టీ నాయకుల డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక నవంబర్/19 బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పినపాక మాజీ శాసన సభ్యులు రేగా కాంతారావు. పిలుపు మేరకు పలుమార్లు గుంతల రోడ్ల మరమ్మత్తులపై డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించినప్పటికీ ప్రభుత్వంలో కదలిక రాకపోవడంతో ఈరోజు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అశ్వాపురం మండల వ్యాప్తంగా దెబ్బతిన్న రోడ్లమరమ్మత్తులు తక్షణమేచేపట్టాలని, మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీఓ కార్యాలయలో సూపరెంటెంట్ ఈశ్వర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్, నాయకులు గద్దల రామకృష్ణ, సున్నం రాంబాబు, గుంపెన శ్రీనివాస్, శివారపు డాక్టర్ బాబు, చుంచు రామ్మూర్తి, తాటి వెంకటేశ్వర్లు, లకావత్ రామారావు, సహదేవ్, కాట్రాజు కొండల్, మేకల భాస్కర్, కాల్వ సంసోన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## నందికొండ మున్సిపాలిటీలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:19ఇందిరమ్మ ఇప్పటికీ పేదల సంక్షేమ సిద్ధాంతం. ఈ ప్రజా పాలనకు ఆమెనే స్ఫూర్తిదాయకం..ఉక్కు మహిళ... మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించిన నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు

## చదువుతోనే అన్ని సాధ్యమవుతాయి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ జిల్లా ప్రతినిధి: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:19ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్న 58 వ "జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో" భాగంగా బుధవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ముందుగా జిల్లా కలెక్టర్ స్వర్గీయ భారత ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం విద్యార్థినులనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఇందిరాగాంధీ ప్రధాని అయ్యారని, పేద ప్రజల సంక్షేమానికి "గరీబి హఠావో" నినాదాన్ని తీసుకువచ్చారని, ఆమెకు అనేక భాషలలో ప్రావీణ్యురాలని, తండ్రి జవహర్లాల్ నెహ్రూ ప్రధాని అయినప్పటికీ ఆమె స్వయంగా కష్టపడి ప్రధానమంత్రి అయ్యారని, ఇందిరాగాంధీ లాగా కష్టపడి చదివి సమాజంలో మంచి స్థానానికి రావాలని ఆమె విద్యార్థినిలకు పిలుపునిచ్చారు. చదువు ద్వారానే ఇవన్నీ సాధ్యమవుతాయని, ఏదైనా సాధించాలనే తపన, కోరిక ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, చిన్నప్పుడు కష్టపడితే పెద్దయ్యాక సంతోషంగా ఉంటారని, గొప్ప ఆలోచనలు, కష్టాలు ఎదుర్కొనే మనస్తత్వం కలిగి ఉంటే తప్పనిసరిగా భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉంటారని అన్నారు. మనసుకు ఎంతో శక్తి ఉంటుందని, మనసులో ఏమనుకుంటే అది సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లా గ్రంధాలయ సంస్థ ప్రస్తుత భవనం సరిపోనందున గతంలో ఉన్న టౌన్ హాల్ స్థానంలో బాలికలకు,బాలురకు వేరు వేరుగా ప్రత్యేకంగా ఫ్లోర్లు నిర్మించి అక్కడ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నామని, ఇందుకు సంబంధించిన పూర్తి ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఎం. ఆఫీస్ ఖాన్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందిస్తాయని, నల్గొండ జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రస్తుత భవనం సరిపోనందున కొత్త బిల్డింగ్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ బాలమ్మ, బాలుర, బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్తినిలకు బహుమతులు అందజేశారు.

## నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్ నందు ఈ సి జి, ఎక్స్ రే,స్కానింగ్ వంటిసేవలుఅందించాలి



ప్రజా గొంతుక ప్రతినిధ/ ఖమ్మం నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్ నందు ఈసీజీ ఎక్సరే స్కానింగ్ వంటి సేవలు అందించాలని సిపిఐ యంల్ మాస్ లైన్ పార్టీ అధ్యర్యంలో అడిషనల్ కలెక్టర్ శ్రీజకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ప్రతి రోజువేయ్యి మందికి పైగా రోగులకు వైద్య సేవలు అందుతున్నయి ఇక్కడ వైద్యసేవలుపొందుటకు గాను సూర్యాపేట జిల్లా పక్కమండలలనుండి కూడారోగులు వచ్చి ఈ హాస్పిటల్ నందు మెరుగైన వైద్య సేవలు పొందుతున్నారు.కావున ఇలాంటి పరిస్థితిలలో సి హెచ్ సి , పి హెచ్ సి కలిసిఉండడంవలన సి హెచ్ సి డాక్టర్స్ కి కూర్చొవాడినికి కూడా సరిగ్గా రూం వసతులు లేక నిల్చొని రోగులను పరీక్షలు చేయావలిసివస్తుంది. ( సి హెచ్ సి )నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సెంటర్ కలిసి ఉండడం వలన వైద్యులు సమయం పాటించకుండా డ్యూటీ కి హాజరైతున్నారు దీనివలన రోగులకు ప్రసూతి మహిళలలు తీవ్రంగాఇబ్బందులుఎదుర్కొంటూన్నారు కావున ఈరెండు కేంద్రం లను విడివిడిగా ఏర్పాటు చేసి ఈసీజీ ఎక్సరే స్కానింగ్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయగలరని కోరినారు ఈ కార్యక్రమం లో మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు పగిడికత్తుల రామదాస్, నామాలఆజాద్, చిద్రబిక్ష%శీ%, పగిడికత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## గుండ్లపల్లి గ్రామంలో రైతు అవగాహన సదస్సు కార్యక్రమం.



మల్లికార్జున ట్రేడర్స్ అగ్రోస్ రైతు సేవ కేంద్రం ఆధ్వర్యంలో, చిట్టబోయిన మహేందర్ యాదవ్ సహకారంతో,శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 19:మెదక్ జిల్లా. శివంపేట మండలం,గుండ్లపల్లి గ్రామంలో రైతు అవగాహన సదస్సు కార్యక్రమం కోరమండల్ ఇంటర్నేషనల్ మరియు ఐరా సీడ్స్ వారిచే నిర్వహించబడినందున చిట్టబోయిన మహేందర్ మల్లికార్జున ట్రేడర్స్, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం 2 తూప్రాన్ కంపెనీ యొక్క ప్రతినిధులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ తాటి కిష్టయ్య, బజారి లక్ష్మారెడ్డి,వంచ సత్యనారాయణ రెడ్డి,గొర్రె మల్లారెడ్డి,ఎలుక మహబూబ్ రెడ్డి,బజారి శ్రీనివాస్ రెడ్డి, గొర్రె వెంకట్ రెడ్డి,బోలో సదానందం,బోలో అతడయ్య, బోల సత్తయ్య, ఎల్కంటి రమేష్, లక్ష్మయ్య,బజారి సత్యనారాయణరెడ్డి,గొర్రె సత్యనారాయణ రెడ్డి,పెన్జాల శ్రీనివాస్, బజారు యాదవరెడ్డి, చింతల దుర్గారెడ్డి,చింతల జగజీవన్ రెడ్డి, దంతాపల్లి నరసింహులు, యాదవ్ గౌడ్,వట్టూరు రామచంద్రం, గుండ్లమాతునూరు వెంకటేష్,వానగారి మల్లేశం, గ్రామ పెద్దలు,గ్రామ రైతులు చుట్టుపక్కన గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు చిట్టబోయిన మహేందర్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఘనంగా ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవ వేడుకలు

నల్గొండ జిల్లా ప్రతినిధి: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:19 జిల్లా స్థాయిలో నవంబర్ 12 నుండి 19 వరకు వారోత్సవ వేడుకలని ఘనంగా నిర్వహించడం జరిగింది. చివరి రోజు జిల్లా స్థాయి సమావేశాన్ని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రెవిన్యూ అధికారి వై అశోక్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేయడం జరుగుతుందని వారి సంక్షేమం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని వీరికి ఆసరా పెన్షన్ తో పాటు మెరుగైన జీవనశైలి కోసం,సౌకర్యాలు కల్పించడం కోసం ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయం తో పని చేస్తుందని వయోవృద్ధుల కొరకు ఉచిత ఆశ్రమం స్థల కేటాయింపు జరిగిందని అన్నారు వీరి యొక్క కేసులను సత్వర పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందించిన వయోవృద్ధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సముద్రాల మల్లికార్జున్ మరియు కార్యదర్శి సుదర్శన్ రెడ్డి సీనియర్ సిటిజన్ అసోసియేషన్ నాయకులు మరియు అదనపు వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి శ్రీకాంత్ సునీల్ ఆఫీస్ సిబ్బంది వెంకట్ రెడ్డి బాలయ్య సునీత తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి కృప ప్రజలందరిపై ఉండాలి నడికుడ శివ



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో.. కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి కృప ప్రజలందరి పైన ఉండాలని కొనియాడారు అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి అనంతరం నిష్టగా 41 రోజు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి భక్తులందరూ శబరిమలై యాత్రకు బయలుదేరే ప్రతి ఒక్కరు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా.. ప్రతి ఒక్కరిని వేడుకోవడం జరిగింది అని మహేశ్వరం నియోజకవర్గం కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ తెలియజేశారు



### ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వ

## హాస్పటల్లో పండ్ల పంపిణీ..

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 19:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని.. కార్మిక శాఖ అధ్యక్షులు నడకుడ శివ మాట్లాడుతూ.. ఇంద్ర గాంధీ జయంతి సందర్భంగా మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైద్యులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఇందిరమ్మ రాజ్యంలో.. మహిళలకు పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చీరల పంపిణీ చేయడం జరిగిందని తెలియజేస్తూ.. ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల పక్షాన ప్రజల సంక్షేమం కొరకై ప్రతినిత్యం ప్రజల్లో ఉండే ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు రిజర్వేషన్లతో పాటు మహిళలకు సంఘాలకు జీరో వడ్డీ రుణాలు పెట్రోల్ బంకులు అప్పగించడం 500 కి గ్యాస్ సిలిండర్ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం సౌకర్యం కాకుండా బస్సులకు యజమాన్యాలను కూడా ఆడబిడ్డలను చేశాం సోలార్ పవర్ ప్లాంట్ అందించడానికి ప్రత్యేక కార్యచరణలో ముందుకు వెళ్తున్నామని ఇందిరాగాంధీ జయంతి వేడుక సందర్భంగా ఘన నివాళి అర్పించిన మహేశ్వరం నియోజకవర్గం కార్మిక శాఖ అధ్యక్షులు నడకుడా శివ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం20నవంబర్2025

# ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా హాస్పటల్లో పంపిణీ ఆవుల.యాదయ్య



కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ అధ్యక్షులు ఆవుల యాదయ్య (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో.. ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ అధ్యక్షులు ఆవుల యాదయ్య ఆధ్వర్యంలో..రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది ముందుగా పార్టీ ఆఫీస్ దగ్గర ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించిన అనంతరం ఆవుల యాదయ్య మాట్లాడుతూ భారతదేశపు మొదటి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ మన దేశం కోసం అహర్నిశలు కృషి చేశారని తెలియజేస్తూ ఆమె తీసుకున్న నిర్ణయాలు భారత రాజకీయాలలో కీలకమైనవి దేశ సమగ్రత మరియు అభివృద్ధికి ఆమె చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.. ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల రాజ్యం అని తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు 500 కే గ్యాస్ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లాంటి పథకాలు ఎన్నో ఇందిరమ్మ రాజ్యంలో కొనసాగుతున్నాయని అలాగే ప్రతి పేదవాడికి ఇందిరమ్మ పేరుతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం లాంటి పథకాలు నిర్వహించడం ఇందిరమ్మకి ఘన నివాళిగా తెలియజేస్తూ ఈ యొక్క కార్యక్రమంలో.. కాకి ఈశ్వర్, ఎడమ మోహన్ రెడ్డి, అల్లే కుమార్, శివగంగా టెంపుల్ చైర్మన్, మార్కెటింగ్ వైస్ చైర్మన్ గ్రామ శాఖ అధ్యక్షుడు లాజర్ మార్కెట్ డైరెక్టర్ అల్లి బిక్షపతి నడికుడి శివ ఎన్ ఎస్ యు మంత్రి బాలరాజ్ బలెప్పగా కుమార్ యాదవ్ ఏపూరి నరసింహ గొల్లూరి రాజు యూత్ ప్రెసిడెంట్ పాండు నాయక్ మాజీ ఎంపీటీసీ రవీంద్రనాథ్ గ్రామ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని ఘన నివాళి అర్పించడం జరిగింది

# సాధారణ వ్యక్తి లా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



జగిత్యాల జిల్లా నవంబర్ 19 ప్రజా గొంతుక న్యూస్ కొప్పుల ఈశ్వర్ ఈ పేరు వినగానే సాధారణ జీవితం.. సాదాసీదాగా ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా ఉండే నేత. సామాన్య వ్యక్తిలా ఎక్కడికైనా వెళుతుంటారు. అవసరమైతే రోడ్డుపై నడుస్తూ వెళతారు. కాన్వాయ్‌లు, గన్‌మెన్స్, అనుచరులు హడావుడి ఇలా ఏమి ఉండదు. ధర్మపురి నియోజకవర్గ నుండి టిఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా 4 సార్లు గెలిచి మంత్రి అయిన తర్వాత తాను దగ్గరకు ఎవరు వెళ్లిన సహాయం చేసేవారాని ఎలాంటి సమస్యలను ఉన్న తీర్చే వాళ్ళని ప్రజలు అనుకుంటారు బుధవారం రోజున ధర్మపురి నియోజకవర్గంలో పలు గ్రామాలు సందర్శించాడు ప్రజల కష్టాలు వడ్ల కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు గురించి అడిగి తెలుసుకున్నాడు ఈ సందర్భంగా పెగడపల్లి మండలంలో సాధారణ వ్యక్తుల రాజస్థాన్ హోటల్లో తన వెంట వచ్చిన మండల నాయకులతో టీ తాగుతూ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నాడు అనంతరం నంచర్ల గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ వేల్పుల రామక్క ఇటీవల అనారోగ్యాలతో మృతిచెంద గా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అమీరిశెట్టి అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు గంద్ర దేవేందర్ రావు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# జాగృతి జనం బాటలో భాగస్వామ్యం కండి కప్పటి పాండురంగారెడ్డి



21న మహేశ్వరం నియోజకవర్గం లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు పర్యటన (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న 'జనం బాట' పర్యటనకు రంగారెడ్డి జిల్లాలో ఏర్పాట్లు ఊపందుకున్నాయి. ప్రజల్లోకి నేరుగా వెళ్లి వారి సమస్యలను అర్థం చేసుకోవడమే లక్ష్యంగా కవిత ఈ నెల 20, 21 తేదీల్లో జిల్లాలోని కీలక నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు.20న శేరిలింగంపల్లి, మదల, రాజేంద్రనగర్, చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో%ొ% 21న మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, ఎల్బీ నగర్ నియోజకవర్గాల్లో పర్యటన నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నాయకులు రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తూ ఏర్పాట్లపై పర్యవేక్షణ చేస్తున్నారు.ఈ సందర్భంగా జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ, జనం బాట ప్రజల వాస్తవకమైన జీవన పరిస్థితులను తెలుసుకునే వేదికగా మారిందన్నారు. గ్రామాలు, బస్తీలు తిరుగుతూ ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుంటూ కవిత ముందుకు వచ్చిన తీరు ప్రశంసనీయం అని ఆయన పేర్కొన్నారు.జనం బాట కార్యక్రమం ద్వారా ప్రజల్లో జాగృతి, అవగాహన మరింత పెరుగుతోందని, ప్రజల స్పందన ఉత్సాహభరితంగా ఉందని తెలిపారు. ఈ పర్యటనతో జిల్లాలోని సమస్యలు స్పష్టంగా బయటపడతాయని, వాటి పరిష్కారానికి జాగృతి ప్రయత్నాలు కొనసాగుతాయన్నారు.కప్పాటి పాండురంగారెడ్డితెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు.రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

# పినపాక విద్యార్థి షేక్ ఆసిఫ్‌కు జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మక గౌరవం



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పినపాకలో గత విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తిచేసిన విద్యార్థి షేక్ ఆసిఫ్ "టాటా బిల్డ్ నేషన్" వ్యాసరచన పోటీలో వ్రాసిన వ్యాసం జాతీయ స్థాయిలో ఉత్తమ వ్యాసంగా ఎంపికైంది. ఈ విశిష్ట గౌరవం మన పాఠశాల ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి చేర్చింది.ఈ పోటీ పరీక్షను సెప్టెంబర్ 2024లో టాటా సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో, మన ఉపాధ్యాయుల సమగ్ర పర్యవేక్షణలో మన పాఠశాలలో నిర్వహించారు. దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలో షేక్ ఆసిఫ్ అసాధారణ ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయి విజేతగా నిలిచాడు.విజేతకు భారత రాష్ట్రపతి గారి చేతుల మీదుగా బంగారు పతకం ప్రదానం చేయబడనుంది. ఈ కార్యక్రమానికి సంబంధిత డిల్లీ ప్రయాణ వ్యయాలను (విమాన ప్రయాణం సహా) టాటా కంపెనీ భరించనుంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కొండా నరసింహా రావు, ఉపాధ్యాయులు షేక్ ఆసిఫ్ ను అభినందిస్తూ,భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.

# దేశానికి ఇందిరా సేవలు చిరస్మరణీయం సిహెచ్ యాదయ్య



మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ జయంతిని నిర్వహించారు., ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ .భారత దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర వనిత ఇందిరా గాంధీ అని కొనియాడారు. దేశం కోసం చేసిన సేవలు మరవలేనివన్నారు. ఇందిరా గాంధీ ప్రధానిగా దేశానికి చేసిన సేవలు మరువలేనివని స్ఫూర్తిదాయకమైన పాలన అందించారని దేశానికే కాదు ఇందిరాగాంధీ ప్రపంచానికి ఆదర్శప్రాయులని ఎమ్మెల్యే అన్నారు.ఇందిరాగాంధీ భారతీయ మహిళా శక్తికి ధైర్య సాహసాలకు ప్రత్యేక అని తెలిపారు. ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని భారతదేశాన్ని ప్రపంచ పటంలో శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దారు అని తెలిపారు.దేశ మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ నాయకత్వంలో భారతదేశం అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటిందని, ప్రపంచ దేశాలు భారతదేశాన్ని గౌరవించే స్థాయికి చేర్చిందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య అన్నారు. ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేసిన ఇందిరా గాంధీ సేవలను తరతరాలు గుర్తు చేసుకుంటూ నడుచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుచరులు పాల్గొన్నారు.



# ఆడబిడ్డలందరికీ ప్రభుత్వ చీరెలు ఇస్తాం: కిచ్చెన్న

ఇందిరమ్మ జయంతి నుంచి డిసెంబర్ 9 వరకు పంపిణీ.మహిళల ఉన్నతి– తెలంగాణ ప్రగతి– ఇందిరా మహిళాశక్తి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 19:) మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కేఎల్ఆర్ మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా ఆడపడుచులందరికీ చీరెలు పంచాలని తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ గారు నిర్ణయం తీసుకోవటం హర్షనీయమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారని... డిసెంబర్ 9 (తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం) వరకు కొనసాగుతుందని కిచ్చెన్న తెలిపారు.తెల్ల రేషన్ కార్డులు ఉన్న వారందరికీ మహిళా సమాఖ్య ద్వారా ప్రతీ ఆడబిడ్డకు చీరెలు అందిస్తామని లక్ష్మారెడ్డి తెలిపారు.ఇప్పటికే మహిళలకు రూ.27వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందించామని గుర్తు చేశారు. ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం, విద్యుత్, రూ.500 గ్యాస్ సిలెండర్ సహా సోలార్ పవర్, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు ఇలా ప్రభుత్వం మహిళా సాధికారత కోసం కృషి చేస్తుందని కేఎల్ఆర్ గుర్తు చేశారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో అనేక పథకాల్లో భాగస్వామ్యం చేస్తున్నామని కిచెన్ అన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీ హరిహర అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామపంచాయతీలో శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీ హరిహర అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాలుపంచుకొని స్వాములతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ సామినేని రామప్పరావు జక్కపొడి రమేష్ ఆర్.ఎం.పి రామకృష్ణ ఇరుముడి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇంజ ఐ నరసరావు స్వామి గురు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడం జరిగినది శబరిమలైకి బస్సు యాత్రతో బయలుదేరటానికి సిద్ధమైనారు స్వాములు



### తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈరోజు ఆర్సి

## చలవాది నగేష్ గారు జన్మదినోత్సవ సందర్భంగా గొడుగులు వితరణ.

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈరోజు రీజియన్ చైర్ పర్సన్ చలవాది నగేష్ గారి జన్మదినోత్సవం సందర్భంగా తల్లాడలో చెప్పులు కుట్టుకునే అతనికి పండ్లముకునే బండ్ల వారికి గొడుగులు స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ చలవాది నగేష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈరోజు తల్లాడలో చేతివృత్తులు, పండ్ల అమ్ముకునే బండ్ల వారికి గొడుగులు ఇవ్వడం సంతోషంగా ఉంది. వారు ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటూ మరొకసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో డిసి బెల్లంకొండ ఆంజనేయులు సెక్రటరీ నంబూరు కనకదుర్గ ప్రసాద్, శీలం వెంకట్ రెడ్డి, తోట మురళి, పాల్గొని చలవాది నగేష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఘనంగా ఇందిరా గాంధీ గారి జయంతి వేడుకలు.హాజరైన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు స్థానిక తల్లాడ పట్టణం నందు రింగ్ రోడ్డు సెంటర్లో ఇందిరా గాంధీ గారి విగ్రహం వద్ద ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో శ్రీమతి ఇందిరా గాంధీ గారి జయంతి వేడుకలను నిర్వహించి ఇందిరా గాంధీ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ గారు హరిత విప్లవం, పేదరిక నిర్మూలనకై కృషిచేసి జమీందారీ వ్యవస్థను అంతం చేసి గరీబీ హటావో నినాదంతో భారతదేశంలో ఉన్న పేదరికం నిర్మూలించి భారతదేశానికి బంగారు బాటలు వేసిన ఉక్కు మహిళ మొట్టమొదట భారత మహిళా ప్రధాని భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ గారిని భారతదేశానికి ఇందిరా గాంధీ గారు ఎనలేని సేవలను చేశారని వారి యొక్క సేవలను మహా గొప్పగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, జక్కంపూడి కిషోర్, కేతేపల్లి భాస్కరరావు, భూక్య అంజయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, గుజ్జర్లపూడి చింటూ, ఖాన్, లక్ష్మీ కోటయ్య తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ తదితరులు పాల్గొనడం జరిగింది.బిలి



## పెగడపల్లి మండల యాదవ్ సంఘం అధ్యక్షులుగా గంగుల కొమురెల్లి

జగిత్యాల జిల్లా నవంబర్ 19 ప్రజా గొంతుక న్యూస్ అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పలుమరు మల్లేష్ యాదవ్ గారి ఆధ్వర్యంలో పెగడపల్లి మండలం లో కమిటీ వేయడం జరిగింది గౌరవ అధ్యక్షులు పలుమార్ విజయ్ యాదవ్ అధ్యక్షులుగా గంగుల కొమురెల్లి యాదవ్ మండల ప్రధాన కార్యదర్శిగా బల్కం కుమార్ యాదవ్ ఉపాధ్యక్షులుగా నెత్తట్ల రాజేశం యాదవ్ మారం కొమురయ్య యాదవ్ కనకయ్య తొట్ల వీరేశం యాదవ్ కార్యదర్శిగా దండవేణి మల్లేష్ యాదవ్ వీరనవేణి గంగాధర్ యాదవ్ అధికార ప్రతినిధిగా పాశం తిరుపతి యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బినవేని ముఖేష్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్ జిల్లా యూత్ అధ్యక్షులు రేపటి శేఖర్ యాదవ్ ప్రధాన కార్యదర్శి కుంభ మహేష్ యాదవ్ మరియు అన్ని గ్రామాల యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు



## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

జగిత్యాల జిల్లా నవంబర్ 19 ప్రజా గొంతుక న్యూస్ మాజీ ప్రధానమంత్రి, ఉక్కుమహిళ, భారతరత్న శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ధర్మపురి పట్టణ కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ఇందిరగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూఇందిరాగాంధీ లోహసంకల్పం,దేశభక్తి, పేదల పట్ల ఆమెకు ఉన్న మమకారం అపారమైనవని ప్రపంచ రాజకీయ రంగంలో భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా నిలబెట్టిన నాయకురాలు ఇందిరాగాంధీ ఆమె తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ కోట్లాది మందికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని,ప్రస్తుత తరం యువత ఇందిరాగాంధీ సేవలను అధ్యయనం చేసి, సమాజం కోసం పనిచేసే మనస్తత్వం పెంపొందించుకోవాలనీ గ్రామీణాభివృద్ధి,మహిళా సాధికారత, దేశ భద్రత విషయంలో ఆమె చూపిన ధైర్యసాహసాలు దేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచాయనీ తెలంగాణ రాష్ట్రం కూడా అదే దిశగా సంక్షేమం మరియు అభివృద్ధి పంథాలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధానిఇందిరాగాంధీజయంతి సందర్భంగా ఘన నివాళులు

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ "ఇందిరా గాంధీ భారత రాజకీయాలలో అపూర్వమైన నాయకత్వం కనబరిచారు. దేశ అభివృద్ధి, జాతీయ ఏకత కోసం ఆమె చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఆమె చూపిన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతుంది. గ్రామీణ ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టి ప్రధాన ధ్యేయం" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి మండల కిసాన్ సేల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య సేవాదళ్ అధ్యక్షుడు అదురి శీను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు పతేపరపు సంగయ్య ఆత్మ కమిటీ డైరెక్టర్ మైలవరపు లక్ష్మి స్వాతి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు సాలిక సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిడిపల్లి దేవిడ్, ఊట్ల రాంబాబు కోటా దేవిడ్ మైలవరపు చక్రి, షేక్ గౌసుద్దీన్ ఎండి రహీం మొదలగువారు పాల్గొని నివాళులు అర్పించారు.



## నాలాల పనులలో వేగం పెంచాలని

### అధికారులను ఆదేశించిన సబితా ఇంద్రారెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని జలపల్లి మున్సిపాలిటీ నబిల్ కాలనీలో నత్తనడకన జరుగుతున్న ఎస్ఎన్‌డిపి నాలా పనులను పరిశీలించారు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి . ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి అధికారులతో మాట్లాడుతూ :- ఎస్ ఎన్ డి పి నాలా పనులు ఎందుకు నత్తనడక నడుస్తున్నాయని,త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని ఈ కాలనీలోని ప్రజలు చాలా కాలంగా మురుగు,వర్షపు నీటి సమస్యల కారణంగా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని. పనులు ఇంకా ఎందుకు పూర్తి కాలేదో సమగ్రంగా సమీక్ష చేసి, తక్షణమే సిబ్బందిని పెంచి పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ వెంకటరామ్, డీఈ, ఏఈ, ఎస్ఎన్‌డిపి విభాగాధికారులు, బిఆర్ఎస్ నాయకులు సురెడ్డి కృష్ణారెడ్డి, అబ్దుల్లా, నబిల్ కాలనీ నివాసులు తదితరులు పాల్గొన్నారు.



## హాలియా టైమ్ స్కూల్ లో అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు....

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: నవంబర్:19 51 వ జూనియర్ బాలికల తెలంగాణ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు హాలియా టైమ్స్ పాఠశాల నందు నిర్వహించనున్నారు. డిసెంబర్ 2,3,4 తేదీలలో పగలు రాత్రి విద్యుత్ దీపాల కాంతిలో లిక్కం నాకోడ్ పద్ధతిలో నిర్వహించనున్నారు. ఈ పోటీలలో తెలంగాణ 33 జిల్లాల బాలికల టీంలు పాల్గొంటున్నాయి.ఈ పోటీలు నల్గొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ జి కర్తయ్య, కో కన్వీనర్ ఆర్ భూలోకరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హార్డ్ ఫెడరేషన్ అధ్యక్షులు బి వెంకటరత్నం రాష్ట్ర టెక్నికల్ సభ్యులు సిహెచ్ డొమిక్ జిల్లా కోశాధికారి జై చంద్రయ్య టైం పాఠశాల కరస్పాండెంట్లు మంద నరేందర్ రెడ్డి, కోటి రెడ్డి ల తో పాటు కార్యవర్గ సభ్యులు వై రాంబాబు.యం డిఅన్వర్ ఖాన్ పి. సత్యనారాయణ బి. పరమేష్ పి. సైదులు పాల్గొన్నారు.

## నాకు నా భూమి ఇప్పించి న్యాయం చేయండి



దళిత రైతు బోగారం వెంకయ్య ఆవేదన వలిగొండ నవంబర్ 19 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన బోగారం వెంకటేశం బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆరూరు గ్రామంలో నా భార్య పేరు మీద బోగారం మంజుల వెంకటేశం పేరు మీద ప్రభుత్వ భూమి అసైన్డ్ మెంట్నాకు ఉండబడిన ఒక ఎకరం32 గుంటల భూమిని మా గ్రామానికి చెందిన వ్యక్తులు కబ్జా చేసి తనకు భూమి ఇవ్వడం లేదని అధికారులకు మొర పెట్టుకోవడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు దళితుడైన తనకు నా భూమి నాకు వచ్చేలా న్యాయం చేయాలని తెలిపారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం20నవంబర్2025

# మా జర్నలిస్టుల ప్రాణాలు పోతున్నాయి......కాపాడండి



మంత్రి శ్రీధర్ బాబు, మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లకు విన్నపించిన రంగారెడ్డి జర్నలిస్టులు(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 19:) రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు హెల్త్ కార్డు, అక్రిడిటేషన్ కార్డు మరియు ఇళ్ల స్థలాల మంజూరు చేయాలనీ టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేసింది.రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా ల నెత్రుత్వంలో బుధవారం మణికొండ లో మంత్రి శ్రీధర్ బాబు, మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లకు విన్నపించారు.రంగారెడ్డి జిల్లా పరిధిలో వివిధ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నో సంవత్సరాలుగా అంకిత భావంతో పని చేస్తున్న జర్నలిస్టులు సామాజిక సమస్యలు, ప్రభుత్వ పథకాలు, ప్రజల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, అత్యవసర పరిస్థితులు వంటి అంశాలను ఎల్లప్పుడూ ముందుండి ప్రజలకు చేరవేస్తున్నారు. ప్రజలతో ప్రభుత్వం మధ్య వారధి పాత్రను భాధ్యతగా నిర్వహిస్తున్నారు. అయితే, జిల్లా అంతట పనిచేస్తున్న అనేక మంది జర్నలిస్టులు హెల్త్ కార్డులు (హెల్త్ కార్డ్స్), ప్రభుత్వ గుర్తింపు కార్డులు (అక్రిడిటేషన్ కార్డ్స్) నూతనంగా రాకపోవటంతో మరియు ఇళ్ల స్థలాలు/హౌసింగ్ ప్లాట్లు వంటి మౌలిక ప్రయోజనాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి వివరించారు.జిల్లాలో ఇప్పటికే పలువురు జర్నలిస్ట్ లు సరైన వైద్య సదుపాయాలు అందకా ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్త్ కార్డులతో పాటు, భీమా సౌకర్యం కల్పించాలని కోరారు.ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే బాధ్యత వహిస్తున్న జర్నలిస్టులు కూడా సామాజిక భద్రత, వైద్య సౌకర్యాలు మరియు స్థిరమైన నివాసం వంటి మౌలిక సదుపాయాలు పొందాల్సిన అవసరం చాలాకాలంగా ఉందని ఆ దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారి%శీ%చాలని కోరారు.హెల్త్ కార్డ్ పని చేయక పోవడం వలన రిపోర్టర్స్ ఇబ్బంది పడుతున్నారన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ వి 6 రిపోర్టర్ నర్సింగ్ రావు గుండె పోటుకు గురై స్టార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని,తక్షణం ఆదుకోవాలని కోరారు.అదేవిదంగా ఉద్యోగుల మాదిరిగా అందరికీ హెల్త్ కార్డ్ అమలు అయ్యేలా చూడాలని విన్నపించారు.ఇటీవలే షాబాద్ మండలానికి చెందిన రిపోర్టర్ రాములు గుండె పోటుతో మృతి చెందారు.వారి కుటుంబానికి ప్రభుత్వం సహాయం అందించాలని కోరారు.వీటిపై మంత్రి సా నుకూలంగా స్పందించారు.మంత్రిని కలిసిన వారిలో జిల్లా దాడుల నివారణ కమిటీ సభ్యులు భీమయ్య, సీనియర్ నేతలు సూర్యనారాయణ, రాజేందర్ రెడ్డి, రాజు, విష్ణు ల, రాము, శేఖర్ రెడ్డి,నరేందర్,బాలు, లక్ష్మినారాయణ,ఎం విజయ్, తదితరులు ఉన్నారు.



## అంగన్వాడి పాఠశాల చిన్నారులకు నోట్ బుక్ పంపిణీ

ప్రజాగొంతుక నవంబర్ 19 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి ములకలపల్లి మండలంలో గుడ్ షెఫర్డ్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం అంగన్వాడి పాఠశాలలకు వెళుతున్న 40 మంది చిన్నారులకు పలకలు,బలపాలు డ్రాయింగ్ బుక్స్ కాపీ రైటింగ్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిస్టర్ ఉదయ,సుజాత,సాగర్,అంగన్వాడీ కేంద్రాల టీచర్లు,ఆయాలు పాల్గొనడం జరిగింది.చైల్డ్ రైట్స్ వీక్ లో భాగంగా మాదారం గ్రామంలోని గాంధీ బాలల పార్లమెంట్ చైల్డ్ రైట్స్ పై పోలీస్ సిబ్బంది తిరుపతి అవగాహన కల్పించడం జరిగింది.అనంతరం బాలల పార్లమెంట్ సభ్యులు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీలో పోలీస్ సిబ్బంది తిరుపతి పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వరరావు సిస్టర్ ఉదయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఆడ బిడ్డలకు సారే, చీర,పెట్టడంతెలంగాణసాంప్రదాయం



రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి త్వరలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఆయ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 19 ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయమని, కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించమని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులతో కలిసి ఇందిరమ్మ చీరల పంపిణీ పై వివిధ జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా రాష్ట్రంలో కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నామని తెలిపారు. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయమని, ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని, నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు. చీరల పంపిణీ కార్యక్రమం ఒక పండగ వాతావరణంలో చేపట్టాలని సూచించారు. మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండని, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు, వాటికి మహిళలను యజమానులను చేశామని అన్నారు. స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించాం, ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశామని, ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నామని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం, కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందని, పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని మహిళా సమాఖ్య సభ్యులకు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇవాల్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందని, మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుంది కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లాల కలెక్టర్లకు, సంబంధిత అధికారులకు, మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రంగారెడ్డి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, పిడి డిఆర్డిఎ శ్రీలత, డిపిఓ సురేశ్ మోహన్, మున్సిపల్ కమిషనర్లు, పిడి మెప్మా వెంకట నారాయణ, జిల్లాలోని వివిధ మండలాల మహిళా సమాఖ్య సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులతో మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వారి ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న ప్రతి మహిళా సమాఖ్య సభ్యులకు ఇందిరమ్మ చీరలు అందించే విధంగా ప్రణాళికను సిద్ధం చేసుకొని పంపిణీ చేయాలని, చీరల పంపిణీ కార్యక్రమం విషయం స్థానిక ప్రజాప్రతినిధులకు ముందస్తు సమాచారం అందించి వారిని తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలని, ఎలాంటి వివాదాలకు తావు లేకుండా చీరల పంపిణీ చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.



## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన జనగామ ఎమ్మెల్యే డా,,పల్లా రాజేశ్వర్ రెడ్డి.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్19::మద్దూరు(దూల్మిట్ట)::మద్దూరు మండలం గాగిళ్ళాపుర్ గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్త ఇట్టబోయిన కిష్టయ్య ఇటివలే అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి బుధవారం మృతుడి నివాసానికి వెళ్లి, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి అండగా బి.ఆర్.ఎస్ పార్టీ ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి వెంట బి.ఆర్.ఎస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్, గాగిళ్ళాపుర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, మేక మల్లేశం పొన్నెబోయిన ప్రభాకర్, సుంకోజు కేదరి మరియు పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరా గాంధీ
### విగ్రహనికి పూల మాల వేసి ఘన నివాళి



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ఉక్కు మహిళ భారత దేశ తొలి ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన టి పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డిఅనంతరం వారు మాట్లాడుతూ దేశానికి ప్రాణ త్యాగం చేసిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ బడుగు బలహీన వర్గాలకు అహర్నిశలు కృషి చేసిన ఇందిరాగాంధీ వారు చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఇంకా ప్రజలు మర్చిపోలేదని తెలిపారు అదేవిధంగా మహాత్మా గాంధీ గాడ్సే చేతిలో మరణించారని రాజీవ్ గాంధీ ఎల్టిటి ఉగ్రవాదుల చేత దేశ కోసం ప్రాణత్యాగం చేశారని గాంధీ కుటుంబాన్ని దేశ ప్రజలు ఎన్ని తరాలైనా మరిచిపోరని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమచెన్నకేశవులు, పట్టణ అధ్యక్షులు సాయికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాటి శ్రీనివాస్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మ రెడ్డి సుధాకర్ రెడ్డి, కోశాధికారి కెవి సుబ్బారెడ్డి ,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, బొమ్మరి మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, బొమ్మరపోయిన రమేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాడిపత్రి నాగేంద్రమ్మ ,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారాపు శిరీష రాము, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముద్ర బోయిన శ్రీకాంత్, కక్కెర్ల నాగయ్య, బానోత్ శ్రీకాంత్, సముద్రాల కనకయ్య ,మిట్టు, మహమ్మద్ అఫ్జల్, మూసిన సారయ్య, వనం ఏకాంతం ,మోటం కిట్టు ,దూదిమెట్ల రాజమౌళి, రావుల రాజు ,లావుడే రమేష్ బొల్లబోయిన సురేష్, ఇటికాల సంజీవ, బండి ఐలయ్య, పెద్దకాసు మల్లయ్య, బానోతు రమేష్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు పినపాక గ్రామం లో కన్నుల పండుగగా జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజపంచామృతాలతో అయ్యప్ప స్వామి కి అభిషేకం భారీగా హాజరైన స్వాములు, అయ్యప్ప భక్తులు తల్లాడ మండలం పినపాక గ్రామం లో అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమం తోకల. క్రిష్ణయ్య(క్రిష్ణ కాంత్ )ఉష రేణు గృహం నందు ఘనంగా జరిగింది. అర్చకులు మణికంఠ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడి పూజ, అయ్యప్ప కి పంచామృతాలతో అభిషేకం, 18 మెట్ల పై పడి వెలిగించడం చాలా చక్కగా జరిగింది.ఈ కార్యక్రమం కి తల్లాడ భజన భక్త బృందం ఈలప్రోలు వెంకట్ గురు స్వామి హాజరై అయ్యప్ప పాటలతో భజన తో ఆ పినపాక ప్రాంతమంతా మారుమోగింది.ఈ కార్యక్రమం లో గురు స్వాములు గుడి పూడి.నరసింహ రావు,సమెర్ల కోటేశ్వరరావు,కందుల. సతీష్ స్వామి, ఈలప్రోలు. వెంకట్ స్వామి,ధూపాటి నరేష్ రాజు స్వామి,వేమిశెట్టి. దిలీప్ స్వామి, మణికంఠ స్వామి, రాగం. నాగేశ్వరావు స్వామి, తదితరులు పాల్గొన్నారు.



## ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం మర్లపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నెల్లూరు కమలాకర్ తండ్రి నెల్లూరు పెద్ద పుల్లయ్య మరణించగా వారి భౌతిక దేహానికి పూలమాల వేసిన వాళ్ళు అర్పించిన మదిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య సైదలి పురం మాజీ సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు అట్లూరి సాంబిరెడ్డి సిద్ధినేనిగూడెం సొసైటీ చైర్మన్ కటికల సీతారామిరెడ్డి నెల్లూరి రమేష్ పోచేపల్లి శంకర్రావు తోకరామారావు తదితరులు నివాళులు అర్పించినారు.



# నాట్య విపంచి పురస్కారం సాధించిన త్రివేణి విద్యార్థులు

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం శ్రీ డాన్స్ అకాడమీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన బాల్య నాట్యోత్సవం -25 లో ఖమ్మం త్రివేణి పాఠశాల 9వ తరగతికి చెందిన హేమశ్రీ లేఖ మరియు 7వ తరగతికి చెందిన హరిణి కీర్తి, నాట్య విపంచి పురస్కారం సాధించారు. కార్యక్రమం అనంతరం జరిగిన కార్యక్రమంలో హేమశ్రీ లేఖని మరియు హరిణి కీర్తిని, ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ చూపటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని, ఆ మార్గంలోనే విద్య ప్రణాళిక రచించబడిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జన్మ దిన వేడుకలు ..మాజీ మేయర్ అజయ్





మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి భారత మాజీ ప్రధాని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఉక్కు మనిషిగా పేరు పొందినభారత మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ 107వ జయంతి పురస్కరించుకొని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ కుమార్ యాదవ్ ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగినది. అనంతరం ఇంద్ర గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి స్వీట్ పంచడం జరిగినది. అనంతరం తోటకుర అజయ్ యాదవ్ మాట్లాడుతూ భారత దేశ ఉక్కుమనిషిగా ప్రపంచ దేశాలకు పలు సవాల్ విసిరిస్తూ పోక్రాన్ అను పరీక్షలు నిర్వహించినగొప్ప మహిళ అలాగే బ్యాంకింగ్ విధానంలో పలు బ్యాంకులను జాతీయం చేయడం ద్వారా బ్యాంకింగ్ లను ప్రభుత్వ రంగ సంస్థలుగాప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి ఇందిర గాంధీ. ఇంకా ఈ కార్యక్రమంలో వారితో పాటు బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ , బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్త, మాజీ కార్పొరేటర్లు బొమ్మ కళ్యాణ్ కుమార్, జయరాం ,సుమన్ నాయక్, నరసింహ, గోపు రాములు కంటెస్టెడ్ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# సచివాలయంలో మెగా హార్ట్ హెల్త్ క్యాంపును ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా బుధవారం హైదరాబాద్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం మూడో అంతస్తులో ఏర్పాటు చేసిన ఏఐ ఆధారిత మెగా కార్డియాక్ హెల్త్ క్యాంపు ను ప్రారంభించారు. సచివాలయ ఉద్యోగుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని రేనోవా హాస్పిటల్స్ సౌజన్యంతో, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ క్యాంప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రేనోవా హాస్పిటల్స్‌కు చెందిన సుమారు 40 మంది వైద్యులు మరియు సిబ్బంది పాల్గొని అత్యాధునిక వైద్య పరికరాలతో బీపీ, జీఆర్‌బీఎస్, ఇసిజీ, 2డి ఎకో వంటి గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించారు. కార్డియాలజీ మరియు జనరల్ ఫిజిషన్ విభాగాలకు చెందిన నిపుణులు ఉద్యోగులకు ఉచిత కన్సల్టేషన్ సేవలు అందించారు.సచివాలయంలోని అన్ని స్థాయిల్లోని ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై తమ గుండె ఆరోగ్యంపై పరీక్షలు చేయించుకొని వైద్యుల సూచనలు పొందారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ, “మారుతున్న జీవనశైలిలో ఆరోగ్య సంరక్షణ అత్యంత కీలకం. ఉద్యోగుల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత” అని పేర్కొన్నారు. హెల్త్ క్యాంప్ నిర్వహణలో భాగస్వామ్యమైన రేనోవా హాస్పిటల్స్ వైద్య సిబ్బంది, సెక్రటేరియట్ అసోసియేషన్ ప్రతినిధులను మంత్రి అభినందించారు.కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్ కూడా పాల్గొని హెల్త్ చెకప్ చేయించుకొని క్యాంప్ నిర్వహణపై ప్రశంసలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీగిరి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రేమ్, కార్యవర్గ సభ్యులు, రేనోవా హాస్పిటల్స్ డైరెక్టర్ టీవీ నగేష్, డాక్టర్ సోహెబ్ అహ్మద్, డాక్టర్ జవహర్, మిస్టర్ రవీంద్రనాథ్ (సీఓఓ), డాక్టర్ శివకుమార్, నితిజ్ఞ హర్కరా రాఘవేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు

20-11-2025 తేదీ తల్లాడ టౌన్ ఫీడర్ లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం సమయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును .

తల్లాడ, నారాయణపురం మరియు మల్లారం గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగును.

అసిస్టెంట్ ఇంజనీర్
విద్యుత్ శాఖ
తల్లాడజి



# మర్రిగూడ మండలం కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతివేడుకలు.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా మర్రిగూడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి మర్రిగూడ చౌరస్తా నందు పూలమాల వేసి మహనీయురాలి విగ్రహానికి పుష్పాంజలిఘటించారు. ఇందిరా గాంధీ స్ఫూర్తితోనే స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లతో పాటు మహిళా సంఘాలకు జీరో వడ్డీ రుణాలు, పెట్రోల్‌బంక్‌లు అప్పగించడం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యమే కాకుండా బస్సులకు యజమానులను కూడా ఆడబిడ్డలను చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లు అందించడానికి ప్రత్యేక కార్యాచరణలో ముందుకు వెళుతున్నాంఅని తెలిపారు. స్వర్గీయ ఇందిరా గాంధీ గారు ప్రధానమంత్రిగా దేశంలో అనేక విప్లవాత్మకమైన, స్ఫూర్తిదాయకమైన నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం చివరి రక్తపు బొట్టును ధారపోశారు.స్వాతంత్ర పోరాట యోధురాలు, దేశ మహిళా శక్తికి, ప్రతీక నిరుపేదలజీవితాల్లో, వెలుగులు నింపిన భారతదేశ తొలి మహిళా మాజీ ప్రధానమంత్రి, భారత రత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతికి , పూలమాలలు వేసి నివాళిలు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు, మాల్ మార్కెట్ మాజీ మార్కెట్ మాజి చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్లు, కుంభం శ్రీనివాస్ రెడ్డి,మాడెం వెంకటయ్య, కొట్టం రమేష్, ఐతపాక జంగయ్య, మాస శేఖర్, జంగిలి రవి,మారనేని లుర్దయ,మాజీ ఎంపీటీసీ లు, వెంకటంపేట బాలయ్య,పాముల యాదయ్య, రామావత్ భీమ్లా నాయక్, మారగోని వెంకటయ్య,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు కొడలా ఆల్వాల్ రెడ్డి,మండలం నాయకులు, మెందు నర్సింహా రెడ్డి,ఎలిమినేటి సత్తిరెడ్డి,నక్క తిరుపత్తయ్య,పులిమామిడి ముచ్య%శీ% రెడ్డి,రావుల రాములు,మేతరీ శంకర్, సిలువేరు యాదయ్య, గ్యార వెంకటేష్,సలవోజు బిక్షమాచారి, సిర్పంగి శ్రీనివాస్,వళ్ళంల మణి,గ్యార యాదయ్య,తదితరులులి పాల్గొన్నారు.



# దళారుల చేతిలో బలివుతున్న రైతాంగం

పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలిఅన్నవరపు కనకయ్య డిమాండ్ ప్రజా గొంతుక నవంబర్ 19 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో గౌరీ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పత్తి రైతులను తేమ పేరుతో రైతుల వద్ద నుండి పత్తి పంట అతి తక్కువ ధరలకు దళారులు కొనుగోలు చేస్తూ పత్తి రైతులను మోసం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఏమిటని ప్రశ్నించారు.పత్తి రైతులను ప్రభుత్వం వెంటనే అందుకోని మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.పత్తి రైతులు దళారుల చేత చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతాంగానికి బోనస్ తో కలిపి రైతుల బ్యాంకు ఖాతాలో డబ్బులను వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు.ఎటువంటి నిబంధనలు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు.అకాల వర్షాల వల్ల రైతాంగం పంటలు దిగుబడి లేక నష్టపోతుంటే ఒకపక్క దళారీ వ్యవస్థ విచ్చలవిడిగా రైతాంగాన్ని మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతాంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రైతులను మోసం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకుబోమని రైతాంగాన్ని సమీకరించి ఆందోళన,పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.రైతాంగ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,వూకంటి రవికుమార్,మాలోతు రావూజా, పోడియం వెంకటేశ్వర్లు,నిమ్మల మధు,గొగ్గల ఆదినారాయణ,కుంజా రామ్మూర్తి,గుగులోతు దేవెందర్,కోంద్రు రాఘవయ్య,సోయం కృష్ణ,వర్సా శ్రీరాములు,బైరు ప్రసాద్,గుగులోతు రవీందర్ మరియు పద్దం తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.



# 12.75 లక్షలతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నుంచి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వరకు సిసి రోడ్డు పనులను వేగవంతం చేస్తాం. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నుంచి బస్టాండ్ నుండి మొదలుకొని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వరకు 12 లక్షల 75 వేల రూపాయలతో సిసి రోడ్డు పనులకు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి స్థానిక బస్టాండ్ దగ్గర శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో గ్రామాల అభివృద్దే ధ్యేయంగా రేవంత్ సర్కారు పనిచేస్తుందని అన్నారు. ప్రజల యొక్క ప్రయాణం విషయంలో ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా ఉండడానికి తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించాలని స్థానిక కాంగ్రెస్ నాయకులకు,అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి, సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు,బ్లాక్ అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఇందిరా గాంధీ 108వ జయంతి. వేడుకలు

# విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించడం జరిగింది

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/19స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతిని పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పినపాక నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ వాసుదేవరావు, బూర్గంపహాడ్ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపెల్లి సుధాకర్ రెడ్డి.వారు మాట్లాడుతూ ఉక్కు మహిళ భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అని, భారతరత్న పొందిన తొలి మహిళ అని, 1966 నుండి 1977 వరకు మరియు 1980 నుండి 84 వరకు భారత ప్రధానిగా కొనసాగారని,1969లో 14 బ్యాంకులను జాతీయకరణ, 20 సూత్రాల పథకం, 1970లో రాజభరణాల రద్దు, 1971లో రష్యాతో శాంతి ఒప్పందం , పేదరిక నిర్మూలన కొరకు గరీబీ హటావో , 1974లో మొదటి సారిగా అణుపరీక్షలు నిర్వహించారని ఇందిరాగాంధీ సేవలు భారతదేశానికి చిరస్మరణీయమని కొనియాడారు

# సీసీ కెమెరాల నిఘాలో గ్రామాలు

ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి, నవంబర్ 19:-చిన్నంబావి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామాల్లో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేసేందుకు సీసీ కెమెరాలు అత్యంత కీలకమని చిన్నంబావి మండల ఎస్సై నాగరాజు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి ప్రయోజనాలపై ఆయన గ్రామస్థులతో మాట్లాడారు.ఎస్సై నాగరాజు మాట్లాడుతూ%ౌ% “గ్రామాల్లో సీసీ కెమెరాలు ఉంటే నేరాలను సులభంగా నియంత్రించవచ్చు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుంది. ఒకవేళ నేరం జరిగినా, రికార్డుల ఆధారంగా నిందితులను వెంటనే గుర్తించడం చాలా సులభం అవుతుంది” అని తెలిపారు.ప్రతి గ్రామంలో ప్రజలు సహకరించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. గ్రామాల్లో లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా, రాత్రి పూట మహిళలు, చిన్నపిల్లలు భయపడకుండా తిరగగలిగే వాతావరణం ఏర్పడేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.విలేజ్ సేఫ్టీ %ఒ% సెక్యూరిటీ ప్రోగ్రామ్‌లో భాగంగా ప్రధాన రోడ్లు, రచ్చ కట్ట, గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రజలు ఎక్కువగా కూడే కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఉంటే గ్రామంలో జరిగే ప్రతి సంచలనం రికార్డవుతుందని చెప్పారు. “ఒక కెమెరా వెయ్యి మంది పోలీసుల పనితీరుకు సమానం” అని ఎస్సై నాగరాజు పేర్కొన్నారు.ఇప్పటికే పలు దొంగతనాలు, దాడులు, ఇతర కేసులను సీసీ కెమెరా ఆధారంగా ట్రేస్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. “మీ ఇంట్లో ఉన్న ఆస్తి భద్రంగా ఉందన్న నమ్మకం మీరు ఉంటే%ౌ% ఆ భద్రత గ్రామాల నుండి జిల్లా వరకు విస్తరిస్తుంది. గ్రామాలే దేశానికి వెన్నెముక” అని అన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామ పెద్దలు, రైతు కమిటీ, విద్యావంతులు, ఉద్యోగస్తులు, కార్మికులు చందా రూపంలో నిధులు సమకూర్చి ముందుకు రావాలని ఆయన ప్రత్యేకంగా సూచించారు.చిన్నంబావి మండలంలోని 17 గ్రామపంచాయతీల ప్రజలను ఈ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించాలని ఎస్సై నాగరాజు పిలుపునిచ్చారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం20నవంబర్2025

# నేడే మైనార్టీ యువ నాయకులు షేక్‌అలీ జన్మదిన వేడుకలు.



మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 19: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన జిల్లా మైనారిటీ యువ నాయకులు షేక్ అలీ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా హాజరుకానున్నారు. కావున శివంపేట మండల మైనార్టీ సోదరులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని షేక్ అలీ పిలుపునిచ్చారు.

# గ్రామంలో వన భోజనాల కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్,చిన్నంబావి, నవంబర్ 19:- చిన్నంబావి మండల పరిధిలోని వెల్లటూర్ గ్రామంలో కార్తీక మాసం సందర్భంగా శివాలయంలో నిర్వహించిన వనభోజనాలు గ్రామంలో ఐక్యత, స్నేహభావాలను మరింతగా పెంపొందించాయని గ్రామ పెద్దలు టాకా రెడ్డి తెలిపారు. కుల, వర్గ భేదాలకు అతీతంగా గ్రామస్థులు అందరూ సామూహికంగా భోజనం చేయడం అభినందనీయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమాన్ని సుజాతమ్మ, టాకా రెడ్డి, దంపతులు చేపట్టారు. గ్రామంలోని వివిధ వర్గాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనభోజనాల్లో పెద్దలు, రైతులు, యువత, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెల్లటూర్ సింగిల్ విండో డైరెక్టర్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు గ్రామస్తుల మధ్య అప్యాయం, ఐక్యతను పెంచుతాయని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి గ్రామం మరింత అభివృద్ధి దిశగా సాగడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని శ్రీకాంత్ రెడ్డి, తెలిపారు.గ్రామ ప్రజల సహకారంతో విజయవంతంగా ముగిసింది.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి...

ప్రజాగొంతుక (పాపన్నపేట నవంబర్ 19)ట్రాక్టర్ ఆటో ఢీ కొన్న ఘటనలో ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిధి నాగ్సాన్ పల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు...పోడ్చన్ పల్లి గ్రామానికి చెందిన పచ్చ దేవరాజ్(17) వృత్తి రీత్యా విద్యార్థి..ఇతను గ్రామానికి చెందిన మరికొందరితో కలిసి అపుడపుడు క్యాటరింగ్ బాయ్ వెళ్తున్నాడు.మంగళవారం ఉదయం గ్రామానికి చెందిన కొందరితో కలిసి ఆటోలో ఏడుపాయలకు వెళ్లాడు.అక్కడ క్యాటరింగ్ ముగించుకొని తిరిగి ఇంటికి ఆటోలో వస్తుండగా నాగ్సాన్ పల్లి గ్రామ శివారులోకి రాగానే ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ ఆటోను ఢీ కొట్టింది.దీంతో ఆటో బోల్తా పడగా ఆటోలో ఉన్న దేవరాజ్ తో పాటు ఆటోలో ఉన్న మరికొందరికి గాయాలయ్యాయి.దేవరాజ్ పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుండగా అర్థరాత్రి సమయంలో మార్గమధ్యలో మృతి చెందాడు.మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# జాబ్ మేళా పేరుతో నిరుద్యోగ యువత ను మోసం చేయటం సింగరేణి యాజమాన్యం కు తగదు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/19 నిరుద్యోగ ఉపాధి మాటలకే పరిమిత మా .అధికారులు స్థానిక యువతకి స్పష్టమైన ప్రకటన చేయాలిమాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గమణుగూరు ఏరియాలోని ఈనెల 19న మెగా జాబు మేళ అంటూ సింగరేణి కాలరీస్ యాజమాన్యం నిరుద్యోగ యువతీ యువకులను తప్పుదారి పట్టిస్తూ జాబ్ మేళా పేరుతో మోసం చేస్తోందని మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ తీవ్రంగా విమర్శించారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, నిరుద్యోగ యువత కోసం నవంబర్ 9న స్థానిక ఎమ్మెల్యే ప్రజా భవన్ క్యాంపు కార్యాలయంలో “మెగా జాబ్ మేళా” పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించిన అధికారులు, మరుసటి రోజే విలేకరుల సమావేశం పెట్టి మరోసారి పెద్ద ఎత్తున పోస్టర్లు విడుదల చేశారని. నవంబర్ 19వ తేదీన పినపాక ప్రాంతంలోని ఏజెన్సీ ఏరియా యువత కోసం జాబ్ మేళా నిర్వహిస్తామని పెద్ద ఎత్తున ప్రచారం చేశారన్నారు. దీంతో తమకు ఉపాధి లభిస్తుందని, ఉపాధి కోసం ఆత్రంగా ఎదురుచూస్తున్న యువత సుదూర ప్రాంతాల నుండి మణుగూరు వచ్చిన నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళా కోసం ఆశగా ఎదురుచూసిన సింగరేణి అధికారులు ఏ కారణం చెపకుండానే కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రచార ఆర్భాటాలతో పోస్టర్లతో ప్రచార కార్యక్రమం చేపట్టిన అధికారులు జాబ్ మేళా రద్దుకు ఏకారణం చెప్పకుండా ఎలా రద్దు చేశారని ఆమె నిలదీశారు. ఇంత పెద్ద కార్యక్రమం నిలిచిపోయినా, ఏ ఒక్క మీడియా సంస్థ కూడా “ఎందుకు వాయి దా?” అనే ప్రశ్న అడగలేని పరిస్థితి నెలకొ నడం బాధాకరమని అభిప్రాయపడ్డారు. అధికారుల ఇచ్చేచాయ్%-%బిస్కెట్ల” కోసం వాస్తవాలు పక్కన పెట్టి రాయడం సరైంది కాదని ఆయన పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉప?

# ప్రజా పోరాటాల రథసారధి నూరేళ్ల సిపిఐ పార్టీ.

– సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) వందేళ్ళ ఘనమైన చరిత్ర కలిగి, ప్రజా ఉద్యమాల సారధిగా నిలిచిన పార్టీ సిపిఐ అని సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. నేడు సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ,సిపిఐ నూరేళ్ల చరిత్రను గ్రామ గ్రామాన ప్రచారం చేస్తూ నిర్వహిస్తున్నటువంటి బస్ జాత చౌటుప్పల్ కేంద్రానికి చేరుకున్న సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక రాజపుభారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక రాజకీయ పార్టీ రాజకీయ పార్టీ సిపిఐ అని,బ్రిటిష్ వారు నుండి మన దేశానికి విముక్తి కొరకు వీరోచితమైన పోరాటం చేసి బ్రిటిష్ ప్రభుత్వ ఆగ్రహానికి గురై ఆనాడు నిషేధానికి గురైన పార్టీ సిపిఐ అని,పార్టీ నేతలపై అనేక కుట్ర కేసులు పెట్టి,అనేక మందిని జైల్లో నిర్బంధించారని, అయినప్పటికీ వెనుకడుగు వేయకుండా ఈ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటంలో అగ్ర ప్రా అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటంలో అగ్ర బాగాన నిలిచిన పార్టీ సిపిఐ అని అన్నారు.ఈ దేశంలో పేద ప్రజల గొంతుకగా నిలుస్తూ ప్రజాఉద్యమాలే ఊపిరిగా, 100 సంవత్సరాలలో ఎన్ని ఆటుపోట్లు అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడగలిగామని,అనేక రాజకీయ పార్టీలు వస్తూ పోతూ ఉంటాయి కానీ కమ్యూనిస్టు పార్టీ మాత్రం చిరస్థాయిగా నిలిచిపోతుందని వారు ఉన్నారు.చట్టసభలలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం తగ్గడం మూలాన కార్పొరేట్ శక్తులు ఆగడాలు మితిమీరి పోయాయని, దేశంలోని సహజ సంపదను కార్పొరేట్లకు పంచిపెట్టే విధానాలను ఈ పాలక ప్రభుత్వాలు రూపొందిస్తున్నాయని, వీటిని ప్రజాస్వామ్యవాదులు కమ్యూనిస్టులు తిప్పి కొట్టాలని అన్నారు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం. రాష్ట్రంలో మళ్లీ కమ్యూనిస్టు ఉద్యమాల్ని బలపరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో వివిధ రూపాలలో తమ కార్యచరణ కొనసాగుతుందని,త్యాగాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేందుకు బలమైన ప్రజా ఉద్యమం నిర్మిస్తామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తమ బాధ్యతగా స్వీకరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎం బాల నరసింహ మాట్లాడుతూ, దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి దేశంలో దళిత మైనార్టీ వర్గాలపై దాడులు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయని, అంటరానితనం కుల, మతాల పేరుతో ప్రజల మధ్యలో చిచ్చులు పెట్టే ప్రయత్నాలు పాలకపక్షాలు కొనసాగిస్తూనే ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్దె శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి,బచ్చనగోని గాలయ్య,ఎండి ఇమ్రాన్,బోడ సుదర్శన్,దుబ్బాక భాస్కర్, పగిల్ల మోహనరెడ్డి,కలకొండ సంజీవ,కొండూరి వెంకటేష్,పిల్లి శంకర్,ఉడుత రామలింగం,టంగుటూరు రాములు,బద్దుల సుధాకర్, రొండి నర్సింహా, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.





# సీఎంఆర్ఎఫ్: షాధి ముబారక్: కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన జనగామ ఎమ్మెల్యే డా,,పల్లా రాజేశ్వర్ రెడ్డి.

(ప్రజాగొంతుక. రిపోర్టర్. బాలకృష్ణ)నవంబర్19::మద్దూరు(దూల్మిట్ట)::దూల్మిట్ట మండల తాసిల్దార్ కార్యాలయంలో “కళ్యాణ లక్ష్మి” “షాదీ ముబారక్” మరియు “సి.ఎం.ఆర్.ఎఫ్” చెక్కులు లబ్ధిదారులకు బుధవారం పంపిణీ చేయగా, ఇట్టి కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని, లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామాను ఆరోగ్య జనగామగా తీర్చిదిద్దడమే వారి ప్రధాన లక్ష్యం అని, జనగామను ఆరోగ్య జనగామగా చూడడమే వారి ఏకైక లక్ష్యం అని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలుగా తాను ఇచ్చిన మాట ప్రకారం తన సొంత ఆసుపత్రి నీలిమ లో నియోజకవర్గ ప్రజలందరికీ ఉచిత వైద్యం అందిస్తున్నానని, రాబోయే మూడు సంవత్సరాలు కూడా యధావిధిగా కొనసాగిస్తానని అన్నారు. అదేవిధంగా నీలిమ హాస్పిటల్ లో లేని ప్రత్యేక వైద్య సేవల కోసం నియోజకవర్గ ప్రజలకు వైద్య రిత్యా ఎటువంటి ఇబ్బంది కలగకుండా వైద్య సేవల కోసం నీమ్స్ లేదా ఇతర నైపుణ్య వైద్యులతో సమన్వయం చేసి మంచి చికిత్స అందేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అవసరమైన వారికి ఎల్ఓసి కూడా జారీ చేస్తున్నామని, డబ్బులు ఖర్చు చేసి చికిత్స చేయించుకున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు త్వరగా అందేలా కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మద్దూరు మరియు దూల్మిట్ట మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన పోరాడేది సిపిఐ :

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. ఖమ్మంలో జరగనున్న సీపీఐ100 సంవత్సరాలముగింపు వేడుకల సందర్భంగా గద్వాల నుంచి ప్రారంభమైన ప్రచార జాత ఈరోజు నల్లగొండ జిల్లా మునుగోడు మండలంకు చేరుకుంది.ఈ సందర్భంగా సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీతో ప్రచార జాతకు ఘన స్వాగతం పలికారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన చట్టాల కోసం నిరంతరం సీపీఐ పోరాటాలు నిర్వహించిందని అన్నారు.రాష్ట్రంలో సాగునీరు ప్రాజెక్టుల కోసం సీపీఐ చేసిన అలుపెరగని పోరాటాలతోనే సాగునీటి ప్రాజెక్టులు సాధించామని పేర్కొన్నారు. ముగింపు ఉత్సవాలకు పార్టీ శ్రేణులు భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురజా రామచంద్రం బొలుగూరి నరసింహ, తీర్పారి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చాపల శ్రీను, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, గోసుకొండ లింగయ్య, బండమీది యాదయ్య, మందుల పాండు, వనం వెంకన్న, ఉప్పునూతల రమేష్, కాగితం వెంకన్న, మాధగోని సత్తమ్మ, దుబ్బ వెంకన్న, ఈదులకంటి కైలాస్, బండారు శంకర్, కట్కూరి లింగస్వామి, చాపల విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ బాల బాలికల కబడ్డీ సెలక్షన్

– సద్దాం హుస్సేన్ పర్యవేక్షణలో సెలక్షన్ ప్రక్రియ





ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి: హనుమకొండ జిల్లా జూనియర్ బాల బాలికల కబడ్డీ సెలక్షన్‌ను ధర్మసాగర్ వేలేరు జోన్ పరిధిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ అజీజ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి ఆకుల సారంగపాణి మార్గదర్శకత్వంలో జాయింట్ సెక్రటరీ సద్దాం హుస్సేన్ పర్యవేక్షణలో సెలెక్షన్ ప్రక్రియ సాగింది. 20 సంవత్సరాల లోపు క్రీడాకారుల కోసం నిర్వహించిన ఈ ఎంపికలో బాలికలు 65 కిలోలలోపు, బాలురు 75 కిలోలలోపు మాత్రమే అర్హులని నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 23న ఉదయం 8 గంటలకు వేలేరు జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్‌లో జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ జరగనుంది. సెలెక్షన్‌లో ఎంపికైన జట్లు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధిస్తాయి. బాలికల జట్టు డిసెంబర్ 2%-%4 వరకు నాగార్జునసాగర్‌లో, బాలుర జట్టు డిసెంబర్ 5%-%7 వరకు మహబూబ్ నగర్‌లో జరిగే క్రీడల్లో పోటీపడనుంది. క్రీడాకారులు ఎస్ ఎస్ ఎస్సి మెమో, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని నిర్వాహకులు సూచించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు జెట్టి అరవింద్, ప్రధాన కార్యదర్శి ఇట్టబోయన వినయ్, ప్రవీణ్, విజయ్, శైలం, పిటిలు, పిడిలు, అధికారులు పాల్గొన్నారు....



# అయ్యప్ప స్వామిఅనుగ్రహం అందరికీ ఉండాలి

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం చౌటుప్పల్ లో మాలాధారణ వేసుకున్న అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాదం వితరన చెరుపెల్లి శేఖర్- పద్మావతి దంపతులు జయంత్-ప్రియాంక, యుగన్ కార్తికేయ, కూతురు రమ్య, అమ్మగారు కమలమ్మ వారి కుటుంబ సభ్యులు ఈరోజు అన్నప్రసాద వితరణ చేసినారు ఈ సందర్భంగా అన్నదాన ప్రభు మాట్లాడుతు అయ్యప్ప మాలధారణ చేయడం అందరి వల్ల కాదు అయ్యప్ప మాల వేయడం కూడా అదృష్టం ఉండాలి అయ్యప్ప అనుగ్రహం లేనిదే మాల వేయలేము ప్రతిరోజు చన్నీటి స్నానం ఏక భుక్తం చేసి అయ్యప్ప స్వామి నామస్మరణ చేసుకుంటూ ఉండటం వలన మన ఆరోగ్యాలు మన కుటుంబ సభ్యుల ఆరోగ్యాలు మంచిగా ఉండాలి అయ్యప్ప దయతో ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండి ప్రతి ఒక్కరిని చల్లగా కాపాడాలని అయ్యప్ప ను కోరుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బోబ్బిళ్ళ మురళి గురుస్వామి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి ఉప్పు ఆంజనేయులు కంచరకుంట్ల వెంకటరెడ్డి సుక్క సుదర్శన్ ఉస్కాగుల నాగరాజు మలిగే శ్రీను పందుల రాజేష్ కుంటల శశికాంత్ తిరంధాస్ జగన్నాథం జంగయ్య పాశం కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# ఇస్మాయిల్ పాషా ని పరామర్శించిన పినపాక శాసనసభ్యులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/ 19 అశోక్ నగర్ గ్రామానికి చెందిన మణుగూరు టెలిఫోన్ డిపార్ట్ మెంట్ లో సీనియర్ టెక్నీషియన్ గా పనిచేసే ఇటీవలే పదవీ విరమణ పొందిన ఎస్కే ఇస్మాయిల్ పాషా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల హైదరాబాదులో గుండెకు సంబంధించి శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద వైద్యుల పర్యవేక్షణలో విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి వారి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు .ఈ సందర్భంగా ఇస్మాయిల్ పాషా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించడం అయినది. ఈ కార్యక్రమంలో గాండ్ల సురేష్ , మహిళా నాయకురాలు మానస కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# వేతనాల కోసం ఎన్ఎచ్ఎమ్

## ఉద్యోగుల చలో హైదరాబాద్ పిలుపు

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:సెప్టెంబర్, అక్టోబర్ నెలల వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ఎచ్ఎమ్) కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వేతనాల విడుదల కోసం ఉద్యమ పంథా పట్టారు. ఈ నేపథ్యంలో ఎన్ఎచ్ఎమ్ తెలంగాణ జేఏసీ ఈ నెల 20న 'చలో హైదరాబాద్' మహా ధర్నాకు పిలుపునిచ్చింది.వేతనాలు మాత్రమే కాదు, ఏడు నెలల పిఆర్సి ఎరియర్స్ కూడా బకాయిల్లో ఉండటంతో ఉద్యోగులు కుటుంబ నిర్వహణలో సతమతమవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ధర్మసాగర్ మెడికల్ ఆఫీసర్‌కు ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 78 క్యాడర్ల ఎన్ఎచ్ఎమ్ సిబ్బంది గురువారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ కోటి కమిషనర్ ఆఫీసు వద్ద జరిగే మహా ధర్నాలో పాల్గొననున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు. వేతనాల విడుదలకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పల్లె దవఖాన వైద్యాధికారులు, డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు, ఇతర పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు...

# పండుగ సెలవులు అమలు చేయాలి: తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎండి. సలీం.




మున్సిపల్ అధికారులకు వినతి:(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):చండూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ శానిటేషన్ కార్మికులకు ఆదివారం పండుగ సెలవులు పిఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం కోరారు. బుధవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు చండూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ మేనేజర్ అరుణ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చండూరు మున్సిపాలిటీలో అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న వారాంతపు ఆదివారం సెలవు పండుగ సెలవులు ఇవ్వకపోవడం అన్యాయం అని అన్నారు. కార్మికుల వేతనాల నుండి కటింగ్ చేసిన పిఎఫ్ ఈఎస్ఐ డబ్బులు కార్మికుల ఖాతాలో జమ కాకుండా పోవడంతో కార్మికులు వైద్యం పొందలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి నెలనెలా పిఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా చెల్లించే విధంగా ఆదివారం పండుగ సెలవులు అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, సిఐటియుచండూరుమండల కన్వీనర్ జేరిపోతుల ధనంజయ, జిల్లా కమిటీ సభ్యులు వరికుప్పల ముత్యాలు, కత్తుల సైదులు, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బిపంగి నాగరాజు, ఇర్గి యాదయ్య, నల్లగంటి లింగస్వామి,కోశాధికారి రేణుక, యూనియన్ నాయకులు గందూరి వెంకన్న, కృష్ణయ్య,ఇర్గి నాగరాజు, రమేష్, కృష్ణ, శ్రీరాములు, దనయ్య, వెంకన్న,అలివేలు, చంద్రమ్మ, కలమ్మ, రవమ్మ, ముత్తమ్మ, జంగమ్మ, ఎల్లమ్మ, రజిత,తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన హమాలీ సంఘం సభ్యులు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్19::మద్దూరు(దూల్మిట్ట)::మండలంలోని గాగిళ్ళాపుర్ గ్రామంలో ఇట్టబోయిన కృష్ణమూర్తి ఇటీవలే అనారోగ్య కారణంతో గురువారం మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న తన తోటి హమాలి కార్మికులు, మృతుడి కుటుంబానికి వారి హమాలి సంఘం తరపున 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. మృతుడు కృష్ణమూర్తి గత కొన్ని ఏళ్ల నుండి మాతో హమాలీ పని చేస్తూ ఆనందంగా గడిపిన వ్యక్తి హఠాత్తుగా మృతి చెందడం బాధాకరమని తమ తోటి హమాలీ కార్మికున్ని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా తాము ఉంటామని భరోసానిచ్చారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభం :మంత్రి జూపల్లి కృష్ణారావు





ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి, నవంబర్ 19 : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం అయ్యవారిపల్లి, కొప్పునూర్ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ. 2400 గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలుస్తోంది అని తెలిపారు. రైతులు ప్రభుత్వ కేంద్రాల్లోనే పంటను విక్రయించి నష్టాల నుంచి బయటపడాలని ఈ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సింగిల్ విండో చైర్మన్ బగ్గరి నరసింహా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెబ్బేటి రామచంద్ర రెడ్డి, మండల సీనియర్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బీచ్‌పల్లి యాదవ్, మాజీ జెడ్పీటీసీ కృష్ణ ప్రసాద్ యాదవ్, శ్రీలత రెడ్డి, మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, వడ్డేమాన్ బీచ్చన్న సీఈఓ నాగరాజ్ సిబ్బంది తదితరులతో పాటు రైతులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇందిరాగాంధీ జన్మదినోత్సవం సందర్భంగా విద్యార్థినిలకు సానిటరీ ప్యాడ్స్, కార్పెంట్ లు,బిస్కెట్స్పంపిణీ

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో సమత ప్రకాష్ మాట్లాడుతూ....మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ హైస్కూల్ లో ఇందిరాగాంధీకి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం సర్వస్వం ధారపోసిన మహనీయురాలు రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయీకరణ వంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతికి, పేదల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ లిఇందిరా గాంధీ అని కొనియాడారు..ఈ సందర్భంగా మహేశ్వరం మండలం తుక్కుగూడ హై స్కూల్ విద్యార్థినిలకు బ్లాంకెట్స్ మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు బిస్కెట్స్ , సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు.... ఈ యొక్క కార్యక్రమంలోబడంగ్పేట్ అధ్యక్షురాలు అమృత నాయుడు ప్రభావతి నజీం బేగం సహిత బస్సు మీనాక్షి స్కూల్ యాజమాన్యం తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు




# రైతు గోస వినండి ఉద్యానాలా మురిసేచిరునవ్వుఇవ్వండిప్రభుత్వం !

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం వర్షాలు మొదలైతే ఆకాశం వైపు చూసే రైతు వర్షాలు ఆగిన తర్వాత పంట వైపే చూస్తాడు. ప్రకృతి ఎంత పరీక్షించినా భూమిని వదలని రైతు, మట్టిని మాతృస్వరూపంగా చూసే మనిషి. కానీ ఈ సీజన్‌లో మాత్రం రైతు గుండె నిండా ఆవేదనే. వరుస వర్షాలతో తడిసిపోయిన వరి, నిలువ నీటిలో నలిగిపోయిన పత్తి, కోతలు ఆలస్యమై నష్టాల్లో కూరుకుపోయిన పంటలు ఈ దృశ్యం ప్రతి ఇంట్లోనూ రైతు బాధను చెబుతోంది. పొలంలో పంట పండితే రైతు ఆనందిస్తాడని అనుకోవడం భ్రమే. పండిన పంటను కోయడానికి కూలీలు లేక ఇబ్బంది, కోయిన తర్వాత రవాణాకు మార్గం లేక నష్టాలు, మార్కెట్లో ధరలు లేక రైతుని అవమానాలు అన్నీ కలిసి రైతు జీవితం అంతా పోరాటమే అవుతుంది. ఖర్చులు ఆకాశాన్నంటే, ఫలితం మాత్రం చేతికి రాకపోవడం రైతు మనసులో మరింత బాధను నింపుతోంది.ఈ కష్టకాలంలో రైతులు ఒక ప్రశ్న అడుగుతున్నారు:"మేము దేశానికి అన్నం పెడతాం%ొ% కానీ మా గోస ఎవరికి చెప్పాలి..? మా నష్టాలను ఎవరూ తీర్చాలి..? మాకు తోడుండేది ఎవరు..?రైతుల ఆవేదన ప్రభుత్వం వినాలి. నష్టపోయిన పంటలకు వెంటనే నష్టపరిహారం, తక్షణ సహాయక చర్యలు, మద్దతు ధరలను పెంచడం, ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేగంగా ప్రారంభించడం ఇవి రైతులకు ఇప్పుడు అత్యవసరం. ప్రకృతి వైపరీత్యాల ముందు తట్టుకోలేని రైతు కోసం ప్రత్యేక ప్యాకేజీలు, రవాణా సౌకర్యాలు, తక్షణ రుణ మాఫీ%ొ% ఇవన్నీ రైతుల నిజమైన అవసరాలు.రైతు బతికితేనే దేశం బతుకుతుంది.రైతు నవ్వితేనే గ్రామం నవ్వుతుంది.రైతు గోసను అర్థం చేసి, సహాయం చేయడం ప్రభుత్వ ధర్మం ఇదే ఈరోజు రైతుల విజ్ఞప్తి.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం20నవంబర్2025

# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా రాణి లక్ష్మీబాయి జయంతి



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ ఇన్స్టిట్యూషన్స్ ప్రాంగణంలో రాణి లక్ష్మీబాయి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు.చైర్పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.పాఠశాల డైరెక్టర్ లక్ష్మి ఝాన్సీ లక్ష్మి బాయి వీరత్వాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఝాన్సీ లక్ష్మీబాయి వీరతపస్విని స్మరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, "స్వాతంత్ర్య పోరాటంలో మహిళల ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన రాణి లక్ష్మీబాయి జీవిత చరిత్ర ప్రతి విద్యార్థికి ప్రేరణ" అని తెలిపారు.కార్యక్రమంలో విద్యార్థులు రాణి లక్ష్మీబాయి జీవితం, ఆమె వీర మరణం, ఝాన్సీ యుద్ధంలోని పాత్రను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. వ్యాసరచన, క్విజ్ పోటీలు కూడా నిర్వహించగా, విజేతలకు బహుమతులు అందజేశారు.అధ్యాపకులు విద్యార్థుల్లో దేశభక్తి, ధైర్యం, నాయకత్వ గుణాలను పెంపొందించడంలో ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోల్ ఇండియా ఇంటర్-కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణపైసమీక్ష



కొత్తగూడెం ఏరియాకు కబడ్డీ టోర్నమెంట్ ఆతిథ్యం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 19 //కొత్తగూడెం: ఈ వార్షిక సంవత్సరం కోల్ ఇండియా ఇంటర్-కంపెనీ స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను కొత్తగూడెం ఏరియాలో నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో, నిర్వహణ ఏర్పాట్లపై బుధవారం 19.11.2025 కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ (జి.ఎం.) ఎం.షాలేం రాజు అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. జి.ఎం. ఛాంబర్‌లో జరిగిన ఈ సమావేశంలో కార్పొరేట్ వెల్ఫేర్ వింగ్, స్పోర్ట్స్ అధికారులు మరియు కొత్తగూడెం ఏరియా అధికారులు పాల్గొన్నారు. కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలు నవంబర్ 28, 29, 30 తేదీలలో కొత్తగూడెం ఏరియాలోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్, రుద్రంపూర్ నందు జరగనున్నాయి. ఈ టోర్నమెంట్ నిర్వహణకు అనుమతులు ఇచ్చిన సంస్థ చైర్మన్ %ఒ% మేనేజింగ్ డైరెక్టర్ ఎం. బలరాం, ఐఆర్ఎస్ కి జి.ఎం. ఎం. షాలేం రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కంపెనీ స్థాయిలో జరుగుతున్న ఈ కబడ్డీ పోటీలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించాలని, తద్వారా భవిష్యత్తులో కూడా కోల్ ఇండియా స్థాయి క్రీడా పోటీలను కొత్తగూడెం ఏరియాలో నిర్వహించుకునేందుకు అనుమతులు పొందేలా కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. సమావేశంలో గ్రౌండ్ ప్రిపరేషన్, క్రీడాకారులకు వసతి గృహం, భోజన వసతి, కబడ్డీ కోర్ట్ ప్రిపరేషన్, అలాగే సాయంత్రం సమయాల్లోనూ పోటీలు నిర్వహించడానికి అవసరమైన ఫ్లడ్ లైట్ సదుపాయం గురించి సుదీర్ఘంగా చర్చించారు.నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు జరగకుండా చూసుకోవడానికి వివిధ కమిటీలను ఏర్పాటు చేయాలని అధికారులకు జి.ఎం. ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జి.ఎం.తో పాటు ఎస్.ఓ.టు జి.ఎం. జి.వి. కోటిరెడ్డి, డి.జి.ఎం. (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డి.జి.ఎం. (ఐఈ) ఎన్. యోహాన్, డి.జి.ఎం. (ఈ%ఒ%ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, కార్పొరేట్ నుండి డి.జి.ఎం. (పర్సనల్) బి. శివకేశవరావు, ఎస్.ఓ.ఎం. (ఎన్విరాన్మెంట్) టి. సత్యనారాయణ, మెడికల్ సూపర్డెంట్ ఎం. పరశురాములు, సివిల్ అధికారి రాజారామ్, డి.వై.పి.ఎం. సునీల్, సీనియర్ పి.ఓ. మజ్జి మురళి, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ %ఒ% ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.సి. పాస్నెట్ తో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సహకార వారోత్సవాల్లో రైతులకు ఆయిల్ ఫామ్ అవగాహన ఎమ్మెల్యే విజయరమణ రావు







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి నియోజకవర్గంలోని కాల్వశ్రీరాంపూర్ రైతు వేదిక, ఓదెల మండలం పోత్కపల్లి గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు రైతులకు ఆయిల్ ఫామ్ ప్రయోజనాలను వివరించారు.అనంతరం కాల్వశ్రీరాంపూర్ సింగిల్ విండో కార్యాలయం వద్ద భారత తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేశారు. ముందుగా సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి, ఆళ్ల సుమన్ రెడ్డి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. తరువాత పోత్కపల్లి సింగిల్ విండో కార్యాలయంలో ఓదెల మండలానికి చెందిన 35 మంది కల్యాణ లక్ష్మి %ఒ% షాదీ ముబారక్ లబ్ధిదారులకు ?35,04,060 విలువైన చెక్కులను ఎమ్మెల్యే స్థానిక నాయకులు, అధికారులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,,సహకార సంఘాల అసలైన లక్ష్యం రైతుల ఆర్థికాభివృద్ధి అని పేర్కొన్నారు. చిన్న, సన్నకారు రైతుల కోసం నెహ్రూ ఏర్పాటు చేసిన సహకార వ్యవస్థ విత్తనాలు, ఉపకరణాలు సబ్సిడీ ద్వారా అందిస్తూ రైతులను బలోపేతం చేస్తోందన్నారు.ఆయిల్ ఫామ్ సాగు ఖర్చు తక్కువగా ఉండి ఆదాయం ఎక్కువగా వస్తుందని, 90% సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ అందిస్తున్నట్లు వెల్లడించారు. మూడు సంవత్సరాలు అంతరపంటలు వేసుకునే వీలుండడం, చీడపీడలు, తుఫానులకు సైతం ఈ పంట నిలబడగలగడం ప్రత్యేక ప్రయోజనాలని తెలిపారు.వరిపై అధిక ఆధారపడటం వల్ల భూములు సారాన్ని కోల్పోతున్నాయని, ఆరుతడి పంటలు, సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అధిక యూరియా వాడకం దిగుబడులు తగ్గిస్తోందని హెచ్చరించారు.పత్తిపై కేంద్రం విధించిన సిసిఐస్ కొనుగోలు పరిమితులను రైతులపై నియంత్రణ విధానంగా పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పట్ల అర్థం లేకుండా వ్యాఖ్యలు చేసే బీఆర్ఎస్ నేతలకు ప్రజలు జవాబు ఇస్తారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, సహకార శాఖాధికారి శ్రీమల, సింగిల్ విండో చైర్మన్లు ఆళ్ల సుమన్ రెడ్డి, చదువు రామచంద్రం రెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, ఓదెల ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్యతో పాటు రైతులు, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వృద్ధుల సమస్యల పరిష్కారం మా బాధ్యత: అదనపు కలెక్టర్ డి. వేణు





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమం కోసం సమగ్ర చర్యలు తీసుకునేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని అదనపు (రెవిన్యూ) కలెక్టర్ డి. వేణు తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కుటుంబంలోని చిన్నారులు సన్మార్గంలో నడిచేలా చూపడంలో పెద్దల పాత్ర అపారమని పేర్కొన్నారు. వృద్ధులు వివరించిన సమస్యలను శాఖ పరిధిలోనే త్వరితంగా పరిష్కరిస్తామని, అవసరమైన చోట ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని చెప్పారు.బ్యాంకుల్లో వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించేందుకు సమన్వయం చేస్తామని, ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం రుణాల మంజూరు అవకాశాలు కూడా పరిశీలిస్తామని తెలిపారు. వయోవృద్ధుల అనుభవం జిల్లా పరిపాలనకు దారి చూపే దీపస్తంభం లాంటిదని, వారు సూచనలు ఇవ్వాలంటే జిల్లా యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందని అన్నారు. వయోవృద్ధులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, వినోదం, స్నేహం, చురుకుదనం జీవితాన్ని ఆనందంగా మార్చుతాయని కలెక్టర్ సూచించారు. సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై ప్రతి పెద్దవారికి అవగాహన అవసరమని చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ గత ఏడాది చేపట్టిన సేవా కార్యక్రమాలు, వృద్ధుల చట్టపరమైన హక్కులపై సంఘ ప్రతినిధులు వివరించారు. కార్యక్రమానికి హాజరైన వృద్ధులు తమ సమస్యలు, చట్టాలలో చేయాల్సిన మార్పులపై అభిప్రాయాలు వెల్లడించారు. తరువాత వయోవృద్ధులను అదనపు కలెక్టర్ డి. వేణు సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, అదనపు డి.ఆర్.డి.ఓ రవీందర్, వృద్ధాశ్రమాల నిర్వాహకులు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాకు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండవ దశ కాలువకు బి.ఎన్ రెడ్డి పేరు పెట్టాలి




ఏఐకేఎఫ్-ఏఐఏడబ్ల్యూఎఫ్ ఇందిరాపార్క్ ధర్నాలో వక్తల డిమాండ్ ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 19)సూర్యాపేట: తెలంగాణ ప్రజల విముక్తి కోసం సర్వం త్యాగం చేసిన ప్రజాయోధుల త్యాగాలను ఆదర్శాలను విస్మరిస్తే ఎంతటి నాయకులైన ప్రభుత్వాలైన పతనం కాక తప్పదని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక (టీఎస్ డీఎఫ్) రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ హెచ్చరించారు. బుధవారం అఖిల భారత రైతు సమాఖ్య అఖిలభారత వ్యవసాయ కార్మిక సమాఖ్య రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహాధర్నాను ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య అధ్యక్షతన జరిగింది.ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వమని చెప్తున్న రాష్ట్ర రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆచరణలో తెలంగాణ ప్రజల విముక్తి కోసం జీవితాలను అర్పించి అనేక నిర్బంధాలను అణిచివేతలను తట్టుకొని నీతిగా నిజాయితీగా విలువలకు కట్టుబడి పనిచేసిన వీర తెలంగాణ రైతాంగ ఉద్యమ యోధులను చరిత్రను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువకు ఏమాత్రం సంబంధంలేని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరును ప్రకటించడం అని ఇంతకంటే సిగ్గుమాలిన చర్య మరొకటి లేదని అన్నారు. నైజాం రజాకార్ల ఆగడాలకు ఎదురొడ్డి గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్య నింపి భూమి బుక్తి విముక్తి కోసం నిరంతరం పనిచేసి సాధించిన గొప్ప వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి అని ఆయన నాయకత్వంలో వేలాదిమంది ఎర్ర జెండా పట్టుకుని ఎదుర్కొని పోరాడాలని ఈ క్రమంలో తెలంగాణ ఉనికి అస్తిత్వం నిలబడిందని అందులో భాగంగానే నేటికీ తెలంగాణ ప్రాంతంలో చైతన్యం ప్రశ్నించే తత్వం ముందుకు సాగుతున్నదని అలాంటి వీరుల చరిత్రను ఆదర్శాలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన గురు తరమైన బాధ్యత పాలకులపై ఉన్నది అన్నారు. కానీ రాజకీయాలను వ్యాపారంగా మార్చుకొని విలువలకు తిరోధకాలిచ్చి త్యాగధనుల ఆదర్శాలను విలువలను తుంగలో తొక్కే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవరిస్తున్నదని ఈ పద్ధతులను మానవకపోతే ప్రజలే గుణపాఠం చెప్తారని హెచ్చరించారు ఇప్పటికైనా వరంగల్ నల్లగొండ ఖమ్మం ఉమ్మడి జిల్లాలకు సాగు త్రాగునీటి కోసం చట్టసభలలో వీధులలో పోరాటాల నిర్వహించి శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువ నిర్మాణం ద్వారా 4:30 లక్షల ఎకరాల కు సాగునిరు అందించి ప్రజలకు త్రాగునీరు అందించే కృషి చేశారని అందుకని ఆ కాలువకు బిఎన్ రెడ్డి పేరు నామకరణం చేయాలని సూర్యాపేట జిల్లాకు బి.యన్.రెడ్డి జిల్లాగా మార్చాలని ట్యాంక్ బండ్ పై కాంస్య విగ్రహం, ఐదు ఎకరాలు కేటాయించి స్మృతి వనం ఏర్పాటు చేయాలని పాఠ్యాంశాలలో చేర్చాలని తద్వారా ప్రభుత్వం తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. శ్రీరామ్ సాగర్ రెండో దశ కాలువకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన పేరును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో బిఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్,సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లు నాగార్జున రెడ్డి, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న,ఏఐకేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పెద్దారపు రమేష్,హైకోర్టు న్యాయవాది నరసింహారావు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్రాలు నాయకులు వరికుప్పల వెంకన్న,గోనె కుమారస్వామి జక్కుల వెంకటయ్య,వనం సుధాకర్,వంగల రాగసుధ,ఎన్ రెడ్డి హంసారెడ్డి,తుకారాం నాయక్,షేక్ నజీర్,గడ్డం నాగార్జున,మంద రవి, కుసుంబ బాబురావు,చాకలి ఐలమ్మ మనవరాలు శ్రీమతి శ్వేత, గుండెబోయిన చంద్రయ్య,కొత్తగట్టు మల్లయ్య,బి.ఎన్ రెడ్డి కుమారుడు భీమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మేన అల్లుడు మల్లు కపోతం రెడ్డి, మేనకోడలు పాతూరి కరుణ,ప్రజా సంఘాల నాయకులు కన్నం వెంకన్న,పల్లె మురళి,తుడుము అనిల్ కుమార్,కర్ర రాజిరెడ్డి,అంగడి పుష్ప,కంచె వెంకన్న,కనకం సంధ్య, మాస్ సావిత్రి,పోతుగంటి కాశి, జబ్బర్ నాయక్ ,తాండ్ర కళావతి లతోపాటు వందలాది మంది పాల్గొన్నారు



# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) భారతదేశ మొట్టమొదటి ఏకైక మహిళా మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ జయంతి రాజీవ్ స్మారక భవనంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్ రాజీవ్ స్మారక ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం రాజీవ్ స్మారక ఆర్గనేషన్ నల్ల నరసింహ ఐఎన్టియుసి నాయకులు ఎన్ఎస్యుఐ నాయకులు చౌటుప్పల్ మండల నాయకులు చౌటుప్పల్ మున్సిపాల్ నాయకులు పెయింటర్ యూనియన్ డివిజన్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బి టి పి ఎస్ నూతన కార్యవర్గ పరిచయ కార్యక్రమం సమావేశం నిర్వహించబడినది



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజాగొంతుక న్యూస్ నవంబర్/19 తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 327 ఐ ఎన్ టి యు సి టీజీ జెన్కో ప్రెసిడెంట్ పిన్నింటి మాధవరావు అధ్యక్షతన బి టి పి ఎస్.నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. రీజినల్ అధ్యక్షులుగా భూక్య కృష్ణ నాయక్, ప్రధాన కార్యదర్శిగా పొన్నగంటి సాంబయ్య, కోశాధికారిగా సారయ్య, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె రామయ్య , మహిళ ప్రతినిధి గా ఉమాదేవి ఎన్నుకోవడం జరిగింది. నూతన ఒక కార్యవర్గాన్ని బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న పరిచయం చేయడం జరిగింది. అలాగే కార్మికుల పలు సమస్యలపై చర్చించడం జరిగింది. కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించినారు. ఇట్టి కార్యక్రమంలో టీజీ జెన్కో సెక్రెటరీ సాయిబాబు , ఐటీసీ లేబర్ సెల్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారావు కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారావు , కేటీపీఎస్ రీజినల్ ప్రెసిడెంట్ దోలి శ్రీనివాసరావు . జెన్కో వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# పొలాల్లో పందుల విహారం రైతులు ఆందోళన





భీమారం మండల ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి: మండలంలోని నర్సింగాపూర్, పరిసర గ్రామాల్లో పందుల సంచారం రోజురోజుకు పెరుగుతోంది. రాత్రివేళ పొలాల్లోకి చేరిన పందులు పంటలను ధ్వంసం చేస్తుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటలకు భారీ నష్టం కలుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కష్టపడి వేసిన పంటను కొద్ది రోజుల వ్యవధిలోనే పందులు నాశనం చేస్తున్నాయని రైతులు మండిపడుతున్నారు. పలుమార్లు గ్రామ పెద్దలు, రైతులు అటవీ శాఖ అధికారులకు సమస్య గురించి తెలియజేసినా ఇప్పటివరకు ప్రభావవంతమైన చర్యలు కనిపించలేదని రైతులు విమర్శిస్తున్నారు.పందుల వల్ల రాత్రివేళ పొలాల్లో కాపలాలు కాయాల్సి రావడం, మహిళలు, వృద్ధులు భయాందోళనకు గురవడం వంటి సమస్యలు పెరుగుతున్నాయని రైతులు చెబుతున్నారు. పందులను అదుపులోకి తెచ్చేలా వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

– టీఎస్ యుటిఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు డిమాండ్ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:ధర్మసాగర్ మండలం ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న 5 విడతల కరువు బత్యాన్ని వెంటనే విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు డిమాండ్ చేశారు .బుధవారం ధర్మసాగర్ మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ నిర్వహించారు.పెద్ద పెండ్యాల, తాటికాయల, ధర్మసాగర్ బాలికల ఉన్నత ,మలక్పల్లి మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ పి ఆర్ సి కమిటీ నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని, 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించాలని, డైట్ కళాశాలలో, బీఈడీ కళాశాలలో బోధన సిబ్బందిని నియమించాలని ,డిప్యూటీ డీఈవో, డీఈవో పోస్టులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో(010) హెడ్ కింద వేతనాలు మంజూరు చేయాలని, గురుకుల పాఠశాలల పని వేళలు మార్చాలని, కేజీబీవీ మహిళా సిబ్బందికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల బాధ్యులు సురేష్ ,గణేష్ తదితరులు పాల్గొన్నారు...

# అధికారులు స్పందించి నాకు న్యాయం చేయండి



వలిగొండ నవంబర్ 19 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో సర్వేనెంబర్ 708లో నాకు ఉండబడిన ప్రభుత్వ భూమి అసైన్మెంట్ ఎకరం 32 గంటల భూమిని ఇప్పించి న్యాయం చేయాలని బోగారం కిష్టయ్యమంజుల విలేకరులకు తెలిపారు

# ఎస్ఎస్సి విద్యార్థులకు మంచి మార్కులు సాధించడానికి



-జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం 19 వ తేదీన -జడ్పీహెచ్ఎస్ అమరవాయి పాఠశాలల్లో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (ప్రజా గొంతుక): 10వ తరగతి విద్యార్థులకు సమయపాలన ( టైం మేనేజ్మెంట్ ) మరియు ప్రేరణ ( మోటివేషన్)పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించిన డి ఆర్ డి ఏ -యం యం ట్రైనర్ మహేశ్ గారు ముఖ్య వక్తగాహాజరై,పరీక్షల్లోమంచిమార్కులు సాధించడానికి విద్యార్థులు పాటించాల్సిన ముఖ్య సూత్రాలను వివరించారు.10వ తరగతి విద్యార్థులు సమయపాలన ( టైం మేనేజ్మెంట్) పాటించడం పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి చాలా ముఖ్యం. ఇది కేవలం చదువుకే కాదు, మీ దినచర్యను సమతుల్యం చేసుకోవడానికి కూడా సహాయపడుతుంది.మొదట మీరు సాధించాలనుకుంటున్న లక్ష్యాన్ని స్పష్టంగానిర్ణయించుకోవాలి.రోజులో ఏ సబ్జెక్టుకు ఎంత సమయం కేటాయించాలో ముందుగానే ఒక టైం టేబుల్ వేసుకుని చదివేట ప్పు డు మీ దృష్టిని మరల్చే ( డిస్ట్రా క్టేషన్స్) మొబైల్ ఫోన్లు, టీవీ వంటి వాటిని దూరం పెట్టండి.చదువు మధ్యలో చిన్న విరామం (5-10 నిమిషాలు) తీసుకోవడం వలన ఏకాగ్రత పెరుగుతుంది.ముఖ్యమైన సూత్రాలు, నిర్వచనాలు, అంశాల ను నోట్స్ రూపంలో రాసుకోవడం వలన రివిజన్ సులభం అవు తుంది. పనులను వాయిదా వేయకుండా ప్రణాళిక ప్రకారం పూర్తి చేయండి.వారంలో ఒక రోజు లేదా కొంత సమయాన్ని కేవలం రివిజన్ కోసం కేటాయించండి. పాత అంశా లను మళ్లీ చదవడం వలన అవి బాగా గుర్తుంటాయి.పరీక్షా విధా నాన్ని, ప్రశ్నల శైలిని అర్థం చేసుకోవ డానికి పాత ప్రశ్నపత్రాలు మరియు మాక్ టెస్టులు ప్రాక్టీస్ చేయండి. ఉపాధ్యాయులు పాఠశాలలో ప్రతిరోజూ నిర్వహించే పరీక్షలు తప్పకుండా రాయాలి . ప్రశ్నప త్రాలను నిర్ణీత సమయ పరిమి తిలో పూర్తి చేయడానికి ప్రయత్నించండి. ఇది పరీక్ష హాలులో సమయాన్ని సరిగ్గా నిర్వహించడానికి సహాయప డుతుంది.కనీసం 7-8 గంటలు నిద్రపోవడం వలన మీరు ఉదయం తాజాగా ఉండి, చదువుపై దృష్టి పెట్టగలుగుతారు. రాత్రి 10 గంటల లోపుపడుకోవడంమంచిది.కొద్దిసేపు వ్యాయామం లేదా ధ్యానం చేయడం వలన ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరుగుతుంది.మంచి ఆరోగ్యం కూడా చదువుకు చాలా అవసరం. సమతుల్యమైన ఆహారం తీసుకోండి.సమయపాలన అనేది కేవలం గంటలు లెక్కించడం కాదు. అది మీ సమయాన్ని తెలివిగా ఉపయోగించడం, ముఖ్యమైన పనులకు ప్రాధాన్యత ఇవ్వడం మరియు వాయిదా వేయకుండా పనులు పూర్తి చేయడం. ఎస్ఎస్సి విద్యార్థులు ఈ అలవాటును పాటిస్తే, ఒత్తిడి లేకుండా అనుకున్న లక్ష్యాన్నిచేరుకోవచ్చునివివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వి. నరేశ్ గారు మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

శేరిలింగంపల్లి ప్రతినిధి నవంబర్ 19 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న చెరువుల సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనులపై బుధవారం వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే గాంధీ కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఇరిగేషన్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువుల సుందరీకరణ, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, నిర్ణిత సమయంలో చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. చెరువులను స్వచ్ఛందంగా దత్తత తీసుకొని సిఎస్ఆర్ నిధులతో సుందరీకరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పటేల్ చెరువు, గంగారాం పెద్ద చెరువుల సుందరీకరణ భాగంగా న్యాయ చిక్కులు ఉండడంతో కేసు కోర్టు పరిధిలో ఉండటం వల్ల, అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడిందన్నారు. న్యాయ ప్రక్రియలను వేగవంతం చేయడం వంటి చర్యలు తీసుకోవాలి,టీడీఆర్ వంటి అంశాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూసి చెరువుల అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించాలని అధికారులకు ఎమ్మెల్యే గాంధీ సూచించారు.చెరువులలో కలుషిత నీరు కలవకుండా చేపడుతున్న డ్రైనేజి వ్యవస్థ మల్లింపు పనులు వేగం పెంచాలని, పనులు నాణ్యత ప్రమాణాల తో చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఈఈ మల్లేష్, డీఈ.రాజశేఖర్, ఈఈ గులాం మహమ్మద్, ఏఈ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకులు

శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 19 (ప్రజాగొంతుక) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు సూచనలు, సలహా మేరకు, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ మండగడ్డ విమల్ కుమార్, ఇతర కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ శేరిలింగంపల్లిలో అభివృద్ధి కుంటు పడిందని, ప్రజలు సమస్యలతో ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు, వారూ ఏ పార్టీలో ఉన్నారో వారికె తెలియని పరిస్థితిలో ప్రజలు అయోమయంలో వున్నారన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలి వారి పదవులను కాపాడుకోవడానికి కృషి చేస్తున్నారని రాబోయే కాలంలో ప్రజల వ్యతిరేకతతో బీఆర్ఎస్ పార్టీ లో పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మిద్దెల మల్లారెడ్డి, సంగారెడ్డి, వాల హరీష్, పార్నంది శ్రీకాంత్, రవీందర్ యాదవ్, గౌస్, బాబు మల్లేష్, మఠియుమల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



# సాయిబాబా ఆలయంలో కార్పొరేటర్ రాగం ప్రత్యేక పూజలు

శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 19 (ప్రజాగొంతుక) : కార్తీకమాసం చివరి రోజును పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోని రాజీవ్ గృహకల్ప శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని బాబాని దర్శించుకున్నారు. అనంతరం స్థానికవాసులతో కలిసి అభిషేకం, అర్చన కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక హారతి ఇచ్చి ఆలయ పరిసరాల్లో కొంతసేపు భక్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ కార్తీకమాసం ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.స్థానికులు దేవాలయ అభివృద్ధి సంబంధిత అంశాలను కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా, ఇటీవలే ఆలయ మిగిలిన అభివృద్ధి పనులపై ఆలయాన్ని సందర్శించానని తెలిపారు. వీటిని పరిశీలించి సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకుంటానని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, హరి, ప్రవీణ్, వెంకటేష్, నాగరాజు, రమా, నాగేందర్, ఎల్లేష్, భాగ్యలక్ష్మి, లక్ష్మి, సుధారాణి, కుమారి, రోజారాణి, దేవి, రాంబాబు, మోహన్ రావు, భద్ర, స్థానికవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం భక్తిజ్వాలతో ఓదెల శ్రీ భ్రమరాంబ-

# మల్లికార్జున ఆలయం కళకళ










ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి ఆలయం కార్తీకమాసం సందర్భంగా భక్తుల రద్దీతో కళకళలాడుతోంది. కార్తీకమాసం చివరి వారానికి చేరుకోవడంతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం మరింత ముమ్మరమైంది. తెల్లవారుజాము నుంచే భక్తుల తరలివచ్చే రద్దీ పెరిగిపోగా, స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లు భారీగా కనిపిస్తున్నాయి. ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో జరిగే ప్రత్యేక పూజలకు ఈసారి మరింత స్పందన లభిస్తోంది. మహన్యాస ఏకాదశి రుద్రాభిషేకాలు, లఘురుద్రాలు, వివిధ అభిషేకాలు, అలంకారాలు, కార్తీక దీపారాధనలు వైభవంగా జరుగుతున్నాయి. మల్లికార్జున స్వామివారికి మొక్కులు చెల్లించేందుకు, కుటుంబ సమేతంగా పుణ్యస్నానాలు చేయడానికి, దీపదానాలు సమర్పించడానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కార్తీకమాసం పవిత్రతను నమ్మిన భక్తులు స్వామివారి కోలువులో దీపాలు వెలిగిస్తూ దైవానుగ్రహాన్ని పొందేందుకు భారీగా తరలివస్తున్నారు.భక్తుల భారీ రద్దీ దృష్ట్యా దేవస్థానం అధికారులు సమగ్ర ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక దర్శన మార్గాలు, తాగునీరు, షెల్టర్లు, పార్కింగ్, భద్రతా బలగాలు వంటి సౌకర్యాలను అందుబాటులో ఉంచి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఆరోగ్య బృందాలు, శానిటేషన్ సిబ్బంది ప్రత్యేకంగా నియమించి స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆలయ ప్రాంగణం పూలతో అలంకరించబడగా, కార్తీక దీపాలతో వెలిగిపోతున్న దేవస్థానం భక్తుల మనసులను హత్తుకునే ఆధ్యాత్మిక కాంతిని ప్రసరిస్తోంది. దర్శనం పూర్తిచేసుకున్న భక్తులు మల్లికార్జున స్వామివారి దయతో కుటుంబ శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం కలుగాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కార్తీకమాసం ముగింపు వరకు భక్తుల రద్దీ మరింతగా ఉంటుందని దేవస్థానం అధికారులు తెలిపారు.




# ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు

తల్లాడ మండలంలో పలు గ్రామాలలో పత్తి కొనుగోలు చేస్తూ ఎలక్ట్రానిక్ కాటాల్లో రిమోట్ తో పత్తి తూకాన్ని తక్కువగా చూపిస్తూ మోసం చేస్తున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసిన పోలీసులు ఎలక్ట్రానిక్ కాటాలలో రిమోట్ తో క్వింటాకు 15 కేజీల నుంచి 20 కేజీలు తక్కువ చూపిస్తూ మోసం చేస్తున్న పత్తి వ్యాపారులు 6 టాటా ఏసీ వాహనాల తో పాటు ఆరు ఎలక్ట్రానిక్ కాటాలను స్వాధీనం చేసుకున్న తల్లాడ ఎస్సై వెంకట కృష్ణ ప్రభుత్వ అనుమతులు లేకుండా పత్తి కొనుగోలు చేస్తున్న 60 మంది వ్యాపారులపై బైండవర్ కేసులు నమోదు చేసిన ఎస్ఐ వెంకటకృష్ణు



# ఏబీవీపి జనగామ ఆద్వర్యంలో ఘనంగా ఝాన్సీలక్ష్మీబాయిజయంతి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జనగామ శాఖ ఆధ్వర్యంలో శ్రీ శక్తి దివాస్ ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సెమినార్ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గుంటుపల్లి కార్తీక్ మాట్లాడారు.ఆంగ్లేయులపై అలుపెరుగని పోరాటం చేసిన ధీరవనిత ఝాన్సీ లక్ష్మీభాయి.అస్థిత్వం,ఆత్మాభిమానం కోసం తెల్లవారిని కునుకు లేకుండా చేసింది.వీపుకు చంటిబిడ్డను కట్టుకుని అశ్వంపై ఒక చేత బల్లెం,మరో చేత ఖడ్గం పట్టి యుద్ధం చేసింది.బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ప్రారంభమైన1857 సిపాయిల తిరుగుబాటులో కీలక పాత్ర పోషించిందన్నారు.విద్యార్థులు దేశం కోసం పనిచేస్తూ ఈ దేశ రక్షణకు మన వంతు ప్రయత్నం చేయాలని మరియు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహిళల కోసం మిషన్ సాహసి అనే కార్యక్రమంను ముందుకు తీసుకొచ్చి మహిళకు ఉపయోగపడేలా ఉండే ఇలాంటి అవకాశాలను ఏబీవీపీ ముందుకు తీసుకొస్తుందని తెలియజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో తోట హృతిక్ సాయి,నగర కార్యదర్శి దేశగాని సాయి తేజ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివార్ల మహేందర్,ఉమర్ పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం20నవంబర్2025

# నవజాత శిశువుల్లో కంటి రుగ్మతలపై వైద్యులకు శిక్షణ తరగతులు



జిల్లా కలెక్టర్ ఆదేశాలు: 100% శిశు స్క్రీనింగ్‌కు చర్యలు చేపట్టాలిప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 19 /భద్రాద్రి కొత్తగూడెం: జిల్లాలోని నవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించడానికి, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం 19.11.2025 ఐ.డి.ఓ.సి. కలెక్టర్ కార్యాలయ మీటింగ్ హాల్‌లో శిక్షణ తరగతులు నిర్వహించారు. వైద్యులు, శాఖ సిబ్బంది, గైనకాలజిస్టులు మరియు పిల్లల వైద్యులు ఈ శిక్షణలో పాల్గొన్నారు.నవజాత శిశువుల్లో కనిపించే కంటి సంబంధిత రుగ్మతలను సకాలంలో గుర్తించడం, చికిత్స అందించడం మరియు అవసరమైతే ఉన్నత స్థాయికి (రిఫర్) పంపడం వంటి కీలక అంశాలపై ఈ శిక్షణ తరగతులు కేంద్రీకరించబడ్డాయి. డాక్టర్ స్వప్న, డాక్టర్ తేజు ప్రతాప్ మరియు డాక్టర్ రోహిత్ ఈ తరగతులను నిర్వహించారు.డా. సుభద్ర జలాలి మాట్లాడుతూ సాధారణ కంటి పరీక్షల్లో భాగంగా కంటి వాపు, నీరు కారుట, ఎర్రదనం, అలాగే కంటిలో తెల్లటి రిఫ్లెక్స్ వంటి సంకేతాలను టార్చ్ లైట్ పరీక్ష ద్వారా త్వరగా గుర్తించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువులకు కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయాలని, కంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడం ద్వారా అనేక మంది శిశువులను రక్షించవచ్చని తెలిపారు. జిల్లాలోని పిల్లలందరికీ 100% స్క్రీనింగ్ చేయడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు.డాక్టర్ సైదులు (అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ.) మాట్లాడుతూ నవజాత శిశువుల్లో వచ్చే చిన్న సమస్యలు మరియు కంటి రుగ్మతలను గుర్తించే విధంగా ఆశా కార్యకర్తలకు మరింత అవగాహన కల్పించాలని సూచించారు.సమావేశంలో వైద్యులు శిశువుల సంరక్షణకు సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను వివరించారు: పుట్టిన వెంటనే శిశువు శారీరక ఉష్ణోగ్రత స్థిరంగా ఉండేందుకు తల్లి స్పర్శ మరియు వీలైనంత త్వరగా చనుబాలు పట్టించడం అత్యవసరం. నవజాత శిశువుల్లో రక్తహీనత తగ్గించడానికి బొడ్డుతాడును కత్తిరించడం ఒక నిమిషం ఆలస్యంగా చేయాలి. శిశువుకు ప్రథమ స్నానం 24 గంటల తరువాతే చేయాలని సూచించారు. శిశువులో కనిపించే ప్రమాదకర లక్షణాలను త్వరగా గుర్తించడం ఎంతో ముఖ్యం. శిశువుకు శుభ్రమైన పొడి బట్టలు, వెచ్చదనం కల్పించడం తప్పనిసరి.నవజాత శిశువుల్లో సాధారణంగా కనిపించే కామెర్లు లాంటి రుగ్మతలను సకాలంలో గుర్తించాలి.భారత దేశంలో ప్రతి సంవత్సరం సుమారు 3 మిలియన్ల శిశువులు నెలలు నిండకముందే పుడుతున్నందున, వీరి ఆరోగ్య పరీక్షలు అత్యంత ప్రాధాన్యం కలిగి ఉన్నాయని వైద్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రవిబాబు డి.సి.హెచ్.ఎస్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ మధువరణం, డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ తేజశ్రీ, ఎన్. బ్లెస్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్.కె. హుస్సేన్ పాషా, దేవి చంద్రరావు (నవభారత కంటి వైద్య విభాగం %-% అడ్మినిస్ట్రేటివ్) తో పాటు పలువురు వైద్యులు మరియు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# కనగర్తి వడ్ల సెంటర్లో తూకం తేడా కలకలం రైతు కిరణ్ బట్టబయలు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలోని కనగర్తి గ్రామ వడ్ల కొనుగోలు కేంద్రంలో తూకం వివాదం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గ్రామానికి చెందిన తూడి కిరణ్ ఐకెపి ద్వారా నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు సెంటర్లో తన ధాన్యాన్ని తూకం వేయించుకునే సమయంలో స్వంత బరువును చూసుకోవడంతో అనుమానం మొదలైంది. అదే ప్రాంగణంలో సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న మరో కాంటా మీద నిల్చుని చూసే సరికి ఒక కిలో 100 గ్రాముల తేడా కనిపించడంతో విషయం ఉధృతమైంది. కేవలం వ్యక్తి బరువే కాదు, ధాన్యం బస్తా తూకంలోనూ భారీ తేడా బట్టబయలైంది. 42 కిలోల బరువున్న బస్తా ఐకెపి కాంటా మీద 42 కిలోలుగానే చూపించగా, అదే బస్తా సొసైటీ కాంటా మీద 43 కిలోలకు పైగా చూపించడం రైతుల్లో ఆందోళన రేపింది. అంతేకాకుండా 20 కిలోల బాటు తీసుకువచ్చి పరీక్షించగా, ఐకెపి కాంటాలో 19.750 కిలోలుగా చూపించగా, సొసైటీ కాంటాలో సరిగ్గా 20 కిలోలుగానే రావడం తేడాపై అనుమానాలు మరింత గాఢం చేశాయి.రైతు కిరణ్‌ను ఒప్పించేందుకు కొంతమంది ప్రయత్నించినప్పటికీ, “నన్ను ఒక్కడినైనా ప్రలోభ పెడితే, మిగతా రైతులందరూ నష్టపోయినట్టే కదా” అంటూ ఆయన ధైర్యంగా ముందుకు వచ్చి ఆ కాంటాలను తన ఆధీనంలోకి తీసుకుని విషయాన్ని బహిర్గతం చేశారు. ప్రస్తుతం కనగర్తి వడ్ల కొనుగోలు సెంటర్‌లో ఈ తూకం వ్యవహారంపై చర్చలు, మాటామాటా, రగడలు ముదురుతున్నాయి.రైతన్నలారా%ౌ% జాగ్రత్త!తెలియకుండా తక్కువ తూకం చూపించే మోసాలు జరుగుతున్నాయని స్పష్టమవుతోంది. తమ కష్టానికి, చెమట చిందించి పండించిన ధాన్యానికి న్యాయమైన ధర రావాలంటే, ప్రతి రైతు అప్రమత్తంగా ఉండాలి. తూకం తేడా అనుమానం వచ్చిన ప్రతి సందర్భంలో వెంటనే తనిఖీ చేయించుకోవాలి. రైతు బతుకుతెరువు రక్షించుకునేది జాగ్రత్త %-% పరిశీలన %-% అవగాహన ద్వారానే.

# 41 ఏండ్లు గడిచినా భారత జాతి గుండెల్లో ఇప్పటికీ సజీవంగా ఇందిరమ్మ...

## మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, రాష్ట్ర యువనాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ఆదేశానుసారం మండల ఇంచార్జ్ బండ కింది హరిబాబు గౌడ్ మాజీ ఎంపిటిసి ఎండి మసూద్ ఆధ్వర్యంలో దివంగత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 108 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందిరమ్మ చిత్రపటానికి పూలలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ మరణించి 41 ఏండ్లు గడిచినా భారత జాతి గుండెల్లో ఇప్పటికీ సజీవంగా ఉన్నారని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం కోరిన ఏకైక ప్రధాన మంత్రి ఇందిరమ్మ అని కొనియాడారు. ఇందిరమ్మ పాలనను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని, అందుకే పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుందని తెలియజేశారు. రానున్న రోజులలో ప్రజలకు ఇంకా ఎన్నెన్నో పథకాలు అమలు చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య,గుట్ట చైర్మన్ అముదాల మల్లారెడ్డి, గుట్ట డైరెక్టర్ నిమ్మ కరుణాకర్ రెడ్డి ,పెనుమెల్లి వెంకన్న, నాయకులు ఇజ్జగిరి రాములు, చెరుకూరి శ్రీనివాస్, గుర్రపు బాలరాజు,గిద్దెల రమేష్,అల్వాలరమేష్, ఇప్ప శ్రీధర్ రెడ్డి ,చల్ల రమేష్ రెడ్డి, నీల రమేష్, పిన్నింటి నారాయణరెడ్డి, అంబాలా ఆగయ్య గౌడ్, ఇరుగు ప్రకాష్, దాతరపు నరేష్, జంగిలి స్వామి, జంగిటి సిద్ధులు, దాచేపల్లి రాజయ్య, కళ్లెం రమేష్, పోచంపల్లి నాగరాజు సిద్ధిరాములు, యాకుపాషా తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఇటీవల అనారోగ్యతో మరణించిన గాదెపాక లక్ష్మి, వారి కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యాన్ని నింపిన గ్రామ మాజీ సర్పంచ్ ఖలీల్ బేగం అజాం .తన వంతు సహాయంగా 50కేజీల బియ్యాన్ని ఇవ్వడం జరిగింది. వారితో పాటుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బెజగాం మహేష్ ,దొమ్మాట సిద్దులు , గాదెపాక దినేష్ ,మాదిగ కుల సంఘ నాయకులు గాదెపాక లక్ష్మయ్య , యావల్ల బాలయ్య, గాదెపాక మల్లయ్య , కంత్రి యాదయ్య , అంబేద్కర్ యువజన సంఘ నాయకులు గాదెపాక దిలీప్, మరియు గాదెపాక రాములు , బిక్షపతి , ఆదాము, తదితరులు పాల్గొన్నారు.



# నాయకుని పరామర్శించిన కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకుడు జిల్లెల దయాకర్ రెడ్డి మామ పరమపదించగా వారి ఇంటికి రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. మీరు వెంట మండల ఇంచార్జ్ హరిబాబు గౌడ్ ,సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి మొహమ్మద్ మసూద్, బచ్చన్నపేట మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, సిదులగుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి ,ఇజ్జగిరి రాములు,చెరుకూరి శీను, ఇప్ప శ్రీధర్ రెడ్డి, దాత్రపు నరేష్, ఇరుగు ప్రకాష్, గిద్దల రమేష్, మోహన్ , తదితరులు పాల్గొన్నారు.